


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 23 అక్టోబర్ 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 246






## అమరావతే నిలుస్తుంది... గెలుస్తుంది... ఇదే ఫైనల్!

రాజధాని శంకుస్థాపన ఘట్టాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు నాయుడు

5

# కబోదులా మీరు?



బాధితుడికి చిన్నారిబిడ్డలను నర్సరీ వద్ద అప్పగిస్తున్న పోలీసులు

నర్సరీ నిర్వాహకుడు సుధాకర్‌రెడ్డి

అప్పు తీర్చలేదని.. రుణగ్రస్థుడి భార్య అపహరణ

నెల రోజుల బాలింతనని చెప్పినా వినకుండా కాఠిన్యం

ఊరికో ఉన్మాది.. కన్పించలేదా పద్మక్కా?





4

- రాష్ట్రంలో మహిళలకు 40నెలలుగా కంటిమీద కునుకుందా?
- సాక్షాత్తు ఎంపినే జిప్పువిప్పి చూపించింది కనపడలేదా?
- తెలుగుమహిళలను లం.. లన్న వెదవపై ఏం చర్య తీసుకున్నారు?
- లేని దిశచట్టం పేరుతో మహిళలను మోసగిస్తున్నదెవరు?
- రాష్ట్రంలో మహిళలపై రోజుకు సగటున 49 అఘాయిత్యాలు



# మహాపురుషుడి మైలురాళ్లు

## లలిత కళాతోరణం



హైదరాబాద్‌లో
"లలిత కళాతోరణం"
నిర్మించి సాంస్కృతిక
రంగానికి ప్రోత్సాహాన్ని
అందించిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్



## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

## పాఠశాలల్లో పారిశుద్ధ్యం

ప్రభుత్వ పాఠశాలల్లో
బాల బాలికల గౌరవాన్ని
కాపాడటం కోసం
41,979 మరుగుదొడ్లు
నిర్మాణం, మరమ్మత్తులు
చేయించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


తెలుగుదేశం నాయకులే కాదు,
ప్రతి కార్యకర్తా ప్రజల మన్ననలు పొందాలి
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : మౌజన్‌లకు రూ.5 వేలు
121
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
టీడీపీ ఇచ్చిన రూ.3 వేలు తప్ప ఒక్క రూపాయి అదనంగా ఇవ్వలేదు. అదికూడా 6 నెలలకోసారి చెల్లింపు
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# కబోదులా మీరు?



- రాష్ట్రంలో మహిళలపై రోజుకు సగటున 49 అఘాయిత్యాలు
- సాక్షాత్తు ఎంపినే జిప్పువిప్పి చూపించింది కనపడలేదా?
- తెలుగుమహిళలను లం..లన్న వెదవపై ఏం చర్య తీసుకున్నారు?
- లేని దిశచట్టం పేరుతో మహిళలను మోసగిస్తున్నదెవరు?
- రాష్ట్రంలో మహిళలకు 40నెలలుగా కంటిమీద కునుకుందా?

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాటలను వక్రీకరిస్తూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నుంచిమహిళా కమిషన్ చైర్‌పర్సన్ వరకు మంత్రులు,ఎమ్మెల్యేలతో సహా వైసిపి ప్రముఖులుంతా మహిళలపైఅవ్యాజ్యమైన ప్రేమ ఒలకబోస్తూ చేస్తున్న ప్రకటనలను చూసి యావత్ మహిళాలోకం ముక్కునవేలేసుకుంటోంది. అసెంబ్లీ లోపల,వెలుపల సభ్యసమాజం తలదించుకునే విధంగా కొడాలి నాని, వల్లభనేని వంశీ, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి లాంటి వెదవలు మాట్లాడిన మాటలు, గోరంట్ల మాధవ్ లాంటి మదపిచ్చగాళ్లు చేసిన చేష్టలను చూసి చూడనట్లుగా వదిలేసిన రాష్ట్ర మహిళా కమిషన్ పవన్ కళ్యాణ్‌కు నోటీసులు ఇవ్వడం చూస్తే ఆమె వైసిపి మహిళా కమిషన్‌గా మారిపోయినట్లు స్పష్టమవుతోంది. రాష్ట్రంలో గత 40 నెలల వైసిపిపాలనలో ఊరికో ఉన్మాది తయారై అచ్చోసిన అంబో తుల్లా మహిళలపైబడి అఘాయిత్యాలకు ఒడిగడుతుంటే కళ్లుండీ చూడలేని కబోది మహిళా కమిషన్ హఠాత్తుగా నిద్రలేవడం మహిళాలోకాన్ని సంభ్రమాశ్చర్యా లకు గురిచేస్తోంది.

## ప్రశ్నించే గళాలపై ఎదురుకేసులు

విజయవాడ నడిబొడ్డున ఒక దివ్యాంగురాలైన యువతిపై నలుగురు కామాంధులు కుటుంబసభ్యుల కళ్లెదుటే పశువుల మాదిరిగా అత్యాచారానికి పాల్పడితే... ఆ మానవ మృగాలను శిక్షించడం మానేసి సంబంధిత మహిళను పరామర్శించడానికి వెళ్లిన ప్రతిపక్ష నేతలకు నోటీసులిచ్చిన రోజే మహిళా కమిషన్ ఎవరి కోసం పనిచేస్తుందో 5కోట్లమంది రాష్ట్రప్రజలకు అర్ధమైంది. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక మహిళలపై రోజుకు 49అఘాయిత్యాలు జరుగుతున్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు మహిళా కమిషన్ ఏ ఒక్క మహిళాకైనా న్యాయం చేయగలిగానని గుండెలపై చేయివేసుకొని చెప్పగలదా? శ్రీకాళహస్తిలో ఒక చిరువ్యాపారస్తులైన మహిళను అంజుయాదవ్ అనే సిఐ నడిరోడ్డుపై ఈడ్చీచ్చి కొడితే డిల్లీలోని జాతీయ మహిళా కమిషన్ స్పందించింది కానీ మహిళోద్ధకురాలని చెప్పుకునే రాష్ట్ర మహిళాకమిషన్‌లో మాత్రం చలనం లేదు. ప్రజలసొమ్మును జీతంగా తీసుకుంటున్న రాష్ట్ర మహిళా కమిషన్ ఎవరి కళ్లల్లో ఆనందం చూడటం కోసం పనిచేస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

## జగన్ పాలనలో మహిళలకు రక్షణ ఉందా?

మహిళలపై జరుగుతున్న నేరాల్లో రాష్ట్రంలో దేశంలోనే అగ్రభాగాన ఉన్నట్లు అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలిగించిన ఘటనలు దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ లో జరిగాయని ఎన్ సిఆర్ బి నివేదిక పేర్కొంది. మహిళలపై జరుగుతున్న భౌతిక దాడుల్లో మొదటి స్థానం, మానవ అక్రమ రవాణాలో 2వ స్థానం, ఎస్సీలపై జరుగుతున్న దాడుల్లో 5వ స్థానం, పని ప్రదేశాల్లో మహిళలపై జరగుతున్న లైంగిక వేధింపు ఘటనల్లో 2వ స్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే. సిఎం అసమర్ధత, వైసీపీ ప్రభుత్వ శాంతిభద్రతల వైఫల్యంతో దేశంలోనే మహిళలకు రక్షణలేని రాష్ట్రంగా ఏపీ నిలిచింది. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో 3వ వంతు ఏపీలోనే జరుగుతున్నాయి. 2020-21లో పోలీస్‌శాఖ ఇచ్చిన క్రైమ్ రిపోర్ట్ ప్రకారం మహిళల పై అత్యాచారాలు, దాడులు, లైగింక వేధింపులకు సంబంధించి 17,736 కేసులు నమోదయ్యాయి. 2019-20లో 14,603 నేరాలు జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏకంగా 21 శాతానికి పెరిగాయి. వైసీపీ మూడేళ్ల పాలనలో మహిళలపై 46,408 నేరాలు నమోదయ్యాయి. మహిళలపై సగటున రోజుకు 49 అఘాయిత్యాలు జరుగుతున్నాయి.

## జగన్ రెడ్డి ఏలుబడిలో ముఖ్యఘటనలు

- కాకినాడ జిల్లా ఉన్మాది ఘాతుకానికి బలైన యువతి దేవిక(08.10.2022)
- ప్రొద్దుటూరులో బాలికపై 10 మంది సాముహిక అత్యాచారం(11.05.2022)
- విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో 30 గంటల పాటు యువతిపై గ్యాంగ్ రేప్ (19.04.2022)
- తుమ్మపూడిలో వివాహితపై అత్యాచారం (28.04.2022)
- ఫార్మసీ విద్యార్థిని తేజస్వినిపై గ్యాంగ్ రేప్ (05.05.2022)
- పులివెందులలో నాగమ్మ అత్యాచారం, హత్య (09.12.2020)
- గుంటూరులో రమ్య హత్య(15.08.2021)
- నరసరావుపేటలో అనూష హత్య (26.02.2021)
- విశాఖలో వరలక్ష్మి హత్య(01.11.2020)
- ధర్మవరంలో స్నేహలత దారుణహత్య (24.12.2020)
- ఒంగోలులో దివ్యాంగురాలు భువనేశ్వరి సజీవ దహనం(19.12.2020)

## రోజుకో "దిశ" ఘోరం

- రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక ప్రతిరోజూ రాష్ట్రంలో ఏదో ఒకమూలన మహిళలపై అత్యాచారం,అఘాయిత్యం,హత్య ఘటనలు చోటుచేసుకుంటున్నారు. మహిళలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొని ఉన్నాయి.
- గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో వివాహితపై గ్యాంగ్ రేప్ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో యువతిపై అత్యాచారం, రేపల్లె రైల్వే స్టేషన్‌లో భర్త , పిల్లల ఎదుటే వివాహితపై అత్యాచారం, గుంటూరు జిల్లా తుమ్మపూడిలో ఇంట్లోకి చొరబడి మహిళలపై గ్యాంగ్ రేప్,నర్సీపట్నంలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం వంటి ఘటనలు నిత్య కృత్యమైనా వైసీపీ ప్రభుత్వంలో చలనం లేదంటే ఏమనాలి?
- శ్రీసత్యసాయి జిల్లా గోరంట్లలో ఫార్మసీ విద్యార్థిని తేజస్వినిని అత్యాచారం చేసి ఆమె చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేస్తే నేరస్థులను రక్షించేందుకు పోలీసులు ప్రయత్నించడం ఎంత దిగజారుడు వ్యవహారమో తెలుస్తోంది. అసలు అత్యాచారమే జరగలేదని మొదట చెప్పిన పోలీసులు ఆ తర్వాత జరిగిందని చెప్పడానికి సిగ్గుగా కూడా అనిపించలేదా?
- నేరాలు, ఘోరాల్లో యూపీ, బీహార్ కూడా మన కంటే చాలా వెనకబడేలా చేయడంలో జగన్మోహన్ రెడ్డి నిర్విరామ కృషిచేశారు. ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలో యువతిని గ్యాంగ్ రేప్ చేసిన నిందితుడు వెంకట రెడ్డిని నేటికీ అరెస్ట్ చేయలేదు.
- నరసరావుపేటలో బీటెక్ విద్యార్థిని హత్య, నరసరావుపేటలో బీటెక్ విద్యార్థిని అనూష, రాజమండ్రిలో చిన్నారిపై సాముహిక అత్యాచారం వంటి ఘటనలు నిత్యకృత్యమైనా ప్రభుత్వంలో చలనం లేదు.

## రేపిస్టులకు జగన్ రెడ్డి అండదండలు

- రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన వైసిపి కామాంధులను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి శిక్షిం ఓచకపోగా ఉన్నత పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. ఈ పరిణామాలు దేనికి సంకేతం?
- మహిళా వాలంటీర్లను లైంగికంగా వేధించిన జోగి రమేష్‌ని కనీసం మందలించకపోగా మంత్రి పదవి కట్టబెట్టారు.
- చిత్తూరు జిల్లా మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌భాషా నాడు-నేడు ఫోటో ఎగ్జిబిషన్‌లో బహిరంగంగా ఓ మహిళా మున్సిపల్ చైర్‌పర్సన్‌తో అసభ్యంగా ప్రవర్తించాడు.

(మిగతా వివరాలు 5వ పేజీలో)




# అమరావతే నిలుస్తుంది... గెలుస్తుంది... ఇదే ఫైనల్!

### రాజధాని శంకుస్థాపన ఘట్టాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు నాయుడు

అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 22: నిజాయితీ, నిజం, న్యాయం, త్యాగం, సంకల్పం ఉన్న అమరావతే నిలుస్తుంది... గెలుస్తుంది... ఇదే ఫైనల్... అంటూ తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గళమెత్తారు. ప్రజారాజధాని అమరావతికి శంకుస్థాపన జరిగిన ఏడేళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబు నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ట్విట్టర్‌లో స్పందించారు.

ఏడేళ్ల క్రితం ఇదే రోజున ఉద్ధండరాయుని పాలెంలో ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రజా రాజధాని అమరావతికి శంకుస్థాపన జరిగింది. కనీసం వెయ్యేళ్లపాటు తెలుగుజాతి గుండెచప్పుడుగా అమరావతి నగరం నిలుస్తుందని ఆనాడు అందరం ఆకాంక్షించాం. పాలకుల తుగ్లక్ ఆలోచనల కారణంగా అంతా నాశనం అయ్యింది. అమరావతి అంటే 28వేల మంది రైతుల త్యాగం, కోట్ల మంది సంకల్పం. ప్రాంతాలకు అతీతంగా ఆంధ్రులు అమరావతిని తమకు గర్వకారణంగా భావించారు. ఎన్నికల ముందు అమరావతి నీ స్వాగ తించిన వ్యక్తి... అధికారంలోకి రాగానే మాట మార్చి మోసం చేసాడని చంద్రబాబునాయుడు దుయ్యబట్టా రు. అమరావతి రైతుల మహా పాదయాత్రపై వైసీపీ కుతంత్రాలు సాగవు. ఆంధ్రుల రాజధాని అమరావతే. అమరావతి మళ్ళీ ఊపిరి పోసుకుంటుంది. 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరుతుందని అన్నారు.



### అమిత్‌షాకు చంద్రబాబు

## జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి, అక్టోబరు 22(చైతన్యరథం): కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శనివారం ఫోన్‌లో జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. అమిత్ షా నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలన్న ఆకాంక్షను చంద్ర బాబు వ్యక్తం చేశారు.

---

# కబోదులా మీరు?

- అన్న ఎన్టీఆర్ కూతురిని అసెంబ్లీ సాక్షిగా అసభ్యంగా మాట్లాడి యావత్ మహిళా జాతిని అవమానించిన కొడాలి నాని,వల్లభనేని వంశీలపై కనీసం చర్యలు తీసుకోకపోగా వాళ్ల బూతులు వింటూ జగన్ రెడ్డి రాక్షసానందం పొందారు.
- ఆర్థిక నేరగాళ్ల నుంచి ఆకు రౌడీల వరకు అందరికీ వైసీపీ పార్టీ పునారావాస కేంద్రంలా మారింది. వైసీపీ ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, మార్గాని భరత్, బెల్లాన చంద్రశేఖర్, ఎంవీవీ సత్య నారాయణ, మోపిదేవి వెంకట రమణ, అయోధ్య రామిరెడ్డిలపై సీరియస్ క్రిమినల్ కేసులున్నాయని ఏడీఆర్ నివేదిక చెబుతోంది.
- గుంటూరు జిల్లాలో 13ఏళ్ల దళిత బాలికపై 80 మంది మానవమృగాలు అత్యాచారం చేసి నరకం చూపించారు. ఈ కేసులో వైసీపీ నేత భూశంకర్, ఆప్కాబ్ చైర్మన్ అనిల్‌బాబు నిందితులైనా చర్యల్లేవు.
- అరెస్టయిన భూ శంకర్ వైసీపీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ రైట్ హ్యాండ్ అవడం, బాబు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కు అనిల్ బాబు ప్రధాన అనుచరుడు కావడంతో. కేసును పోలీసులు అటకెక్కించారు.



బాధితుడికి భార్యాబిడ్డలను వస్సరి వద్ద అప్పగిస్తున్న పోలీసులు



వస్సరి వ్యాపారుడు సుధాకర్‌రెడ్డి

### అప్పు తీర్చలేదని.. రుణగ్రస్థుడి భార్య అపహరణ

నెల రోజుల బాలింతనని చెప్పినా వినకుండా కాఠిన్యం

- మహిళా ఉద్యోగులను వేధించిన వైసీపీ నాయకులపైనా కనీసం కేసు కూడా నమోదు చేయలేదు.

### సీఎం సొంత జిల్లాలో వరుస ఘటనలు

- ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే మహిళలపై వరుస అఘాయిత్యాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. తనకు రక్షణలేదని సాక్షాత్తు ముఖ్యమంత్రి సోదరి సునీతారెడ్డి జిల్లా ఎస్పీకి మొరపెట్టుకున్నాక కూడా ముఖ్యమంత్రి మహిళల రక్షణపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం హాస్యాస్పదం.
- సొంత జిల్లాలో మహిళలపై అఘాయిత్యలు జరిగితే నిందితులను శిక్షించలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలోని ఆడపిల్లలకు ఏం రక్షణ కల్పిస్తారు?
- ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలోని ప్రొద్దుటూరులో 15 ఏళ్ల దళిత బాలికపై 10 మంది మృగాళ్లు పాశవికంగా పలుమార్లు అత్యాచారం చేసి నరకం చూపించారు. గర్భవతి అయిన ఆ చిన్నారికి రక్షణ కల్పించి నిందితులను శిక్షించాల్సిన పోలీసులు గుట్టు చప్పుడు కాకుండా కేసు మాఫీ చేసేశారు.
- 2020,డిసెంబర్‌లో పులివెందులలో దళిత మహిళ నాగమ్మపై అత్యాచారం చేసి హత్యచేస్తే ఇంత వరకూ నిందితుడిని పట్టుకోలేదు. పైగా బాధితు లను పరామర్శించి ధైర్యంచెప్పేందుకు వెళ్లినటీడీపీ నేతల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం రాజారెడ్డి రాజ్యాంగంలోనే సాధ్యమైంది.

ఇలాంటి చేదునిజాలన్నింటినీ మరుగునపెట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి,రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ పవన్‌కళ్యాణ్ వ్యక్తిగత వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి విమర్శలు గుప్పించడం, నోటీసులివ్వడం చూసి రాష్ట్రంలో మహిళా లోకం విస్మయానికి గురవుతోంది. తమచేతిలో ఉన్నబులుగు మీడియాను అడ్డుపెట్టుకొని వాస్తవాలను వక్రీకరిస్తూ ఒకఅబద్ధాన్ని పదేపదే చెబుతూ ప్రజలను నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నారు. అయితే నిజం నిప్పులాంటిది. జగన్‌రెడ్డి అండ్ కో చేసేమోసాలు,చెప్పే అబద్ధాలను రాష్ట్ర ప్రజానీకం ఇప్పటికే గమనించింది.మరోసారి మోసపోవడానికి చైతన్యవంతులైన ఏపి ప్రజలు సిద్ధంగాలేరు.

# అట్లూరి రామ్మోహనరావు భౌతికకాయానికి చంద్రబాబు నివాళి

## లోకేష్, అచ్చెన్నాయుడుల సంతాపం



అమరావతి, అక్టోబరు 22(చైతన్యరథం): రామోజీ గ్రూపు సంస్థలకు ఎండీగా పనిచేసిన అట్లూరి రామ్మోహనరావు మృతికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో అట్లూరి రామమోహనరావు భౌతిక కాయానికి చంద్రబాబు నివాళులర్పించారు. రామ్మోహనరావు ఈనాడు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్‌గా ఒక ప్రత్యేక ఒరవడి సృష్టించారని చంద్రబాబు నాయుడు కొనియాడారు.

రామోజీ గ్రూపు సంస్థలకు సుదీర్ఘకాలం పని చేసిన ఆయన మృతిచెందడం విచారకరమని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈనాడు సంస్థల్లో క్రమశిక్షణ, అంకిత భావంతో దశాబ్దాలపాటు సేవలందించారని లోకేష్ కొనియాడారు. రామమోహనరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృష్ణా జిల్లా పెదపారుపూడిలో జన్మించిన రామ్మోహనరావు అంచెలం చెలుగా ఎదుగుతూ రామోజీ గ్రూప్ సంస్థల్లో సుదీర్ఘకాలం ఎండీగా సేవలందించారని అచ్చెన్నాయుడు గుర్తుచేసుకున్నారు. ప్రజల కోసం, సమాజ అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు నిరుపమానమన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జగన్‌రెడ్డి ఇంకా పదవిని పట్టుకుని వేలాడటం పెద్దతప్పు

- జగన్ రాజారెడ్డి కుటుంబం వైపా? భారతి కుటుంబం వైపా?
- వివేక హత్యకేసు నిందితుల్లో చేర్చవలసిన మొదటి పేరు విసా రెడ్డి
- టీడీపీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)



అమరావతి, అక్టోబరు 22( చైతన్యరథం): వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు విచారణకు సంబంధించి సునీత, సీబీఐ వాదనలు, సుప్రీం కోర్టు వ్యాఖ్యలు, సోదరి వైఎస్ షర్మిల డిమాండ్ల తరువాత కూడా జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి పట్టుకుని వేలాడటం పెద్ద తప్పని తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్.రవి) అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా...వివేక హత్యకేసులో వై.ఎస్.సునీతకు న్యాయంజరగాలని,నిందితులకు శిక్ష పడాలని, విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని, సాక్షులను ఏపీ ప్రభుత్వం బెదిరిస్తోందని వై.ఎస్.షర్మిల చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం.కడప ఎంపీ సీటుకి పోటీచేయాలని వై.ఎస్.వివేకానందరెడ్డి తనతో చెప్పారని,ఆ సీటు మరెవరికీ ఇవ్వకుండా మనకుటుంబలోని వారే నిలబడాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు షర్మిల సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో చెప్పినట్లు ఆమే చెప్పారు. హత్యకేసుపై చెల్లి షర్మిల కూడా బాహాటంగానే స్పందించిన దరిమిలా జగన్‌రెడ్డి తన వైఖరేమిటో తేల్చాల్సిన సమయం వచ్చింది.

జగన్‌రెడ్డి రాజారెడ్డి కుటుంబంవైపా?భార్య భారతి కుటుంబం వైపా? జగన్‌రెడ్డి రాజారెడ్డి కుటుంబం వైపా? లేక భార్యభారతి కుటుంబంవైపా? అనేది తేల్చి చెప్పాల్సిన సమయం వచ్చింది. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవ్యక్తికి వివేక హత్యతో ఎలాంటి సంబంధం లేకపోతే, నూటికి నూరుశాతం సునీత వైపే నిలబడి, ఆమెకు న్యాయం చేయాలి. కానీ, జగన్‌రెడ్డి ఆ పని చేయకుండా, ఆ కేసుని నీరగార్చడానికే ప్రయత్నించాడు. హత్య జరిగిననాడు హుటాహుటిన హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కడపకు రావచ్చు. కానీ, ఆయన ఆ పని చేయకుండా హైదరాబాద్‌లోనే కూర్చొని, తన వాళ్లే హత్య చేశారని నిర్ధారించుకున్నాక, తీరుబడిగా రోడ్డు మార్గంలో ఎప్పుడో సాయంత్రానికి కడపకు చేరుకున్నాడు. అక్కడికి వెళ్లీవెళ్లగానే ఆనాడు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు, లోకేష్‌లపై ఆరోపణలు చేశాడు. తన మీడియాలో వివేకను చంద్రబాబు,ఆయన పార్టీవారే చంపించారని పనికిమాలిన రాతలు రాయించాడు. అది మొదలు ముఖ్యమంత్రి అయ్యాక కూడా ఆ కేసు విచారణకు అడుగడుగునా ప్రతిబంధకాలు కల్పించాడు.కేసు విచారణలో సీబీఐకి దస్తగిరి ఏదైతోచెప్పాడో, అవే మాటల్ని జగన్మోహన్‌రెడ్డి హత్య జరిగిననాడే చెప్పాడు. బాబాయ్‌ని నలుగురు కలిసి చంపారని, తరువాత శవాన్ని బాత్రూమ్‌లో పడేశారని అంతకచ్చితంగా ఎలా చెప్పుకొచ్చాడు? హత్య జరిగిన నాటి సాయంత్రం జగన్‌రెడ్డి ఏదైతే చెప్పాడో, హత్య కేసు దర్యాప్తు చేపట్టిన సంవత్సరంన్నర తర్వాత సీబీఐ అదే అభిప్రాయపడింది. ఇదంతా చూస్తుంటే వివేక హత్య జరిగిన నాడే, ఆయన్ని ఎవరు, ఎలా చంపారో జగన్‌రెడ్డికి కచ్చితంగా తెలుసని అర్థమవుతోంది.

## నిందితుల జాబితాలో చేర్చవలసిన మొదటి పేరు విజయసాయిరెడ్డి

సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ముద్దాయిల జాబితాలో తొలుత చేర్చాల్సింది విజయసాయిరెడ్డి పేరు. హత్య జరిగిననాడు ఆయనే పలు రకాలుగా కట్టు కథలు అల్లాడు. అలానే వివేక హత్య కోసం ఇచ్చిన సుపారీ రూ.50 లక్షల సొమ్ము ఎక్కడి నుంచి వచ్చిందనేది కూడా సీబీఐ తేల్చాలి. అప్పుడే ఇంటి దొంగల గుట్టురట్టు అవుతుంది. అదంతా ఒకఎత్తు అయితే, ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ, సీబీఐని పరోక్షంగా బెదిరించాడు.అవినాశ్‌రెడ్డి జోలికి సీబీఐ రాకుండా తనకు తానుగానే బాహటంగా అతన్ని వెన కేసుకొచ్చాడు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో తన తండ్రి హత్యకేసు విచారణ సక్రమంగా జరగడం లేదని, ఏపీలో పోలీస్ వ్యవస్థ, నిందితులకు కొమ్ము కాస్తోందని సునీత సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. కేసు విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇతర రాష్ట్రానికి బదిలీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జగన్‌రెడ్డి అసమర్థత, చేతగానితనాన్ని బయటపెట్టిందనే చెప్పాలి. సునీత సుప్రీంకోర్టులో వేసిన పిల్‌లోని అంశాలతో, సీబీఐ ఏకీభవిస్తూ అఫిడవిట్ దాఖలు చేయడం బహుశా దేశ చరిత్రలో ఈ ఒక్క కేసులోనే తొలిసారి, ఆఖరిసారి కావచ్చు.

## జగన్ రెడ్డిని అభిశంసించినట్లే లెక్క

ఈ కేసువిచారణను సుప్రీంకోర్టు వేరేరాష్ట్రానికి బదిలీచేస్తే, జగన్‌రెడ్డిని ఆయన ప్రభుత్వాన్ని అత్యున్నతన్యాయస్థానం అభిశంసించినట్లే లెక్క. అదే జరిగితే జగన్మోహన్‌రెడ్డి కచ్చితంగా తన పదవికి రాజీనామా చేయాల్సిందే. ముద్దాయిలకు శిక్ష పడకపోతే, రాయలసీమలో జరిగే ఫ్యాక్షన్ గొడవలు, హత్యలపై కూడా భవిష్యత్‌లో ఆ ప్రాంత నేతలు సీబీఐ విచారణ కోరి తప్పించుకోవచ్చు. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే సీబీఐ తన పేరు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లకుండా కేసు దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేసి దోషులెవరైనా కఠినంగాశిక్షించాలని కోరుతున్నాం. సుప్రీం కోర్టు కేసువిచారణ త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేకమైన దృష్టి పెడితేనే సీబీఐ దర్యాప్తును సమర్థ వంతంగా నిర్వహించగలుగుతుంది. సాక్ష్యాల సేకరణ, సాక్షుల విచారణ చాలా వరకు ఇప్పటికే సీబీఐ పూర్తి చేసిందని రవీంద్రనాథ్‌రెడ్డి వివరించారు.

# ఉద్యోగాలు, పరిశ్రమలని యువతను మోసంచేసిన జగన్‌రెడ్డి

- టీచర్ పోస్టుల భర్తీకి పూర్తిగా మంగళం
- టీడీపీ నేతలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, భూపేశ్ రెడ్డి



అమరావతి, అక్టోబరు22 (చైతన్యరథం): ఎన్నికల సమయంలో ఉద్యోగాలు, పరిశ్రమలు అని జగన్‌రెడ్డి యువతను నమ్మించి మోసం చేశాడని తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి,జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేశ్‌రెడ్డి మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాటలు యథాతథంగా... ఊకదంపుడు ఉపన్యాసాలు, అలవిగానీ హామీలతో యువతను రెచ్చగొట్టివారి ఓట్లతో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాడు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వ కుండా వారినోట్లో మట్టి కొట్టాడు. ఉన్నఉద్యోగాలకు మంగళంపాడుతూ, ఉపాధ్యాయుల జీవితాలతో ఆటలాడుతున్నాడు. అధికారంలోకి రాకముందు 2.30లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానని చెప్పాడు. మూడున్నరేళ్లైనా ఒక్కరంటే ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేదు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పసలేని ప్రసంగాలతో యువతను, నిరుద్యోగులను రెచ్చగొట్టాడు. తనకు దక్కాల్సిన కుర్చీదక్కగానే వారి జీవితాలను మాదకద్రవ్యాలకు బలి చేశాడు. మార్చి10న అసెంబ్లీలో మాట్లాడుతూ, కేవలం 60 వేల ఖాళీలు మాత్రమే ప్రభుత్వశాఖల్లో ఉన్నాయని మాట మార్చాడు. ఏటా 6,500 పోలీస్ ఉద్యోగాలు ఇస్తాననిచెప్పిన జగన్‌రెడ్డి మూడున్నరేళ్లపాటు ఆ ఊసే ఎత్తలేదు. మొన్నటికి మొన్న హడావుడిగా 6,500 పోలీస్ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు చెప్పాడు. అవి కూడా ఎంతవరకు భర్తీ చేస్తారో చెప్పలేం. ఉపాధ్యాయులపై కక్షకట్టిన జగన్‌రెడ్డి, జీవో నెం-117 తీసుకొచ్చి ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎసరు పెట్టాడు. సీపీఎస్ రద్దుచేస్తానని చెప్పి, ఆ హామీని నిలబెట్టుకోలేక టీచర్లను వేధిస్తున్నాడు.

### టీచర్ పోస్టుల భర్తీకి పూర్తిగా మంగళం

మెగా డీఎస్సీ ఇస్తాననిచెప్పి,అది చేయకుండా ఏకోపాధ్యాయ పాఠశాలలను మూసివేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిపేరుతో టీచర్‌పోస్టుల భర్తీకి పూర్తిగా మంగళం పాడేశాడు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తాననిచెప్పి,వారిని వంచించాడు.ఫీజురీయింబర్స్‌మెంట్‌కు స్వస్తి పలికిన జగన్‌రెడ్డి, పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల్ని ఉన్నత చదువులకు దూరంచేశాడు.గతంలో టీడీపీ ప్రభుత్వంలో యువతకు ఉపాధి అవకాశాలులభించాయి. వారు చదివిన చదులకుతగిన ఉద్యోగాల్లోవారు రాణించేలా ప్రభుత్వమే ఉచితంగా శిక్షణఅందించి, ఉపాధి కల్పించింది. ఉద్యోగాలులేని వారికి చంద్రబాబు నిరుద్యోగ భృతి అందించారు.పరిశ్రమలు తీసుకురావడానికి చంద్రబాబు ఎనలేనికృషిచేశారు.ఆయనహాయాంలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పరుగులు పెట్టిందనే చెప్పాలి.జగన్‌రెడ్డి వచ్చాక రాష్ట్రంలోని పరిశ్రమలుపక్క రాష్ట్రాలకు తరలిపోయాయి. కొత్తగా ఒక్కటీ రాలేదు. నిరుద్యోగులు,యువతఇప్పటికైనా జగన్‌రెడ్డిచేసిన మోసాన్ని గ్రహించి,ఆయనకు, వైసీపీ ప్రభు త్వానికి తగిన బుద్ధి చెప్పాలని రామ్‌గోపాల్‌రెడ్డి పిలుపు నిచ్చారు.

### మాయ మాటలతో యువతకు పంగనామాలు

మాయ మాటలతో జగన్‌రెడ్డి యువతకు పంగనామాలు పెట్టారని తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు ఇన్‌ఛార్జ్ భూపేష్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆయన మాటలు యథాతథంగా... నిరుద్యోగులను మోసం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు. రాయలసీమ అభివృద్ధికి పరిశ్రమలే కీలకమని భావించిన చంద్రబాబు, ఆ ప్రాంతానికి నీటి వసతి కల్పించి, పరిశ్రమలు వచ్చేలా చేశారు. కియా లాంటి అంతర్జాతీయ స్థాయి కంపెనీ అనంతపురానికి వచ్చిందంటే అందుకు కారణం చంద్రబాబు ముందు చూపే. కానీ, జగన్ రెడ్డి వచ్చాక వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర పారిశ్రామిక రంగం కోలుకోలేని విధంగా దెబ్బతింది. నూతన ఇసుక పాలసీ పేరుతో దాన్నిఅమ్ముకొని సొమ్ము చేసుకోవడానికి జగన్‌రెడ్డి కుట్ర పన్నడంతో, భవన నిర్మాణరంగం పూర్తిగా కుదేలైంది. 25మంది ఎంపీలను గెలిపిస్తే హోదా తెస్తానన్న వ్యక్తి, ఇప్పుడు దాన్ని విస్మరించాడు. ఏటా జాబ్ క్యాలెండర్‌తో ప్రభుత్వశాఖల్లోని ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి, అధికారంలోకి రాగానే మాట తప్పాడు. యువతకు మాయ మాటలు చెప్పి, వారి ఓట్లు కొల్లగొట్టి, అధికారంలోకి వచ్చాక జగన్ రెడ్డి వారికే పంగనామాలు పెట్టాడు. పట్టభద్రులు అందరూ మరీ ముఖ్యంగా యువత వైసీపీ ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధిచెప్పాలి. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ్ గోపాల్‌రెడ్డి గెలుపునకు సీమప్రాంత యువత పట్టుదలతో కృషిచేయాలని భూపేష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# అమరావతి రైతులకు నిత్యావసరాల విరాళం

## మాజీమంత్రి జవహర్ నేతృత్వంలో అందజేత

కొవ్వూరు (చైతన్యరథం), అక్టోబర్ 22: మహా పాదయాత్ర చేస్తున్న అమరావతి రైతులకు మాజీమంత్రి కెఎస్ జవహర్ నేతృత్వంలో 5టన్నుల నిత్యావసరాలను విరాళంగా పంపించారు. త్వరలో మరో 5 టన్నులను కూడా పంపడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేగి సత్యనారాయణ (చిన్ని), టిడిపి సీనియర్ నేతలు పాలడుగు లక్ష్మణరావు, బూరుగుపల్లి రాఘవులు, కరుటూరి సతీష్, కోడూరి ప్రసాద్, గారపాటి శ్రీనివాస్, పసలపూడి బోస్, వీరమళ్ల రామకృష్ణ, పెదవెర్రి భద్రం, చావా శ్రీనివాస్, మనమండల శివ, బిక్కి ఫణి, బూరుగుపల్లి శ్రీనివాస్, కొడవటి రాయుడు, వేములపల్లి శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.





# అబద్ధాలు, అప్పులు, అరాచకాలు.. ఇదే జగన్‌రెడ్డి పాలన

- రాష్ట్రానికి రాజధానే లేదు.. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తాడా?
- బొత్స, ధర్మాన, తమ్మినేని ఉత్తరాంధ్రకు ఏం చేశారు?
- జనమంతా దండెత్తితే జగన్ రాష్ట్రం వదిలి పారిపోతాడు
- మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్



అమరావతి,అక్టోబరు22(చైతన్యరథం): అబద్ధాలు చెప్పడం, అప్పుల భారం, అరాచకాలు... ఇదే జగన్‌రెడ్డి పాలన అని మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఉత్తరాంధ్రను ఉద్ధరించేవాళ్లలా జగన్‌రెడ్డి, ఆయన మంత్రులు ఊరికే కాకమ్మ కబుర్లు చెబుతున్నారు. కేవలం ఆ ప్రాంత ప్రజల్ని అమరావతి రైతులపైకి ఉసిగొల్పాలన్న దుష్ట ఆలోచనతోనే వారు రాజీనామాల పేరుతో నాటకాలు ఆడుతున్నారు. జగన్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్న మహిళలు,రైతులపై ఎందుకంతలా కక్ష కట్టాడని ప్రశ్నిస్తున్నాం. ఉత్తరాంధ్ర ప్రాంతానికి తాము వ్యతిరేకమని పాదయాత్రచేస్తున్న మహిళలు, రైతులు ఏనాడైనా అన్నారా? టీడీపీ సహా, ఏ పార్టీ అయినా ఉత్తరాంధ్రను, అసలు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవద్దని జగన్‌రెడ్డికి చెప్పిందా? మూడు రాజధానులు, అభివృద్ధి అంటూ ఉత్తరాంధ్రవాసుల్ని రాజధాని రైతులు, మహిళలపైకి ఉసిగొల్పాలన్నదే ముఖ్యమంత్రి, మంత్రుల తాపత్రయం. తమ ఇళ్లు, వాకిళ్లు, బిడ్డలను వదిలేసి రాష్ట్రం కోసం పాదయాత్ర చేస్తున్న వారిని పోలీసులతో అడ్డుకోవడం జగన్ రెడ్డికి ఎంతమాత్రం భావ్యంకాదు.

**బొత్స, ధర్మాన, తమ్మినేని ఉత్తరాంధ్రకు ఏం చేశారు?**

ఉత్తరాంధ్ర నేతలైన బొత్స సత్యనారాయణ,ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారామ్ ఎంతో కాలం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఏనాడైనా వారు వారి ప్రాంతం గురించి ఆలోచించి ఉంటే, పదవులన్నీ వారి కుటుంబం కింద పెట్టుకునేవారు కాదు. ఉత్తరాంధ్ర మంత్రులు రాజీనామా నాటకాలు ఆడినంత మాత్రాన అమరావతి రాజధాని కాకుండా పోతుందా? తన తమ్ముడికి మంత్రి పదవి ఇస్తేనే ధర్మాన ప్రసాదరావు ఓర్వలేకపోయాడు. అలాంటి వ్యక్తి ఉత్తరాంధ్ర కోసం మంత్రి పదవికి రాజీనామా చేస్తాడా? ధర్మాన పదవి త్యాగం చేస్తానంటే, జగన్ రెడ్డి వద్దన్నాడా? ఎవరికి చెబుతారు మీ కాకమ్మ కబుర్లు, కట్టుకథలు? ముఖ్యమంత్రి, మంత్రులు బుకాయింపులు, బురిడీ చేష్టలతో ప్రజల్ని నమ్మించాలని చూస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంత ఖర్చు పెట్టారో మంత్రులు బహిరంగ చర్చకు వచ్చి వాస్తవాలు చెప్పగలరా? ఆ ప్రాంతానికి ఒక్క పరిశ్రమ గానీ, ఒక్క ప్రాజెక్ట్ గానీ జగన్‌రెడ్డి తీసుకురాగలిగాడా? వైసీపీ వాళ్లంతా మీటింగ్ పెడితే, అది జేఏసీ అవుతుందా? జేఏసీ అనే మాటకు అర్థం మార్చి జగన్ యాక్షన్ కమిటీని చేశారు.

అధికారంలోకి వచ్చి రాష్ట్రానికి రాజధాని లేకుండా పాలనచేస్తున్నామని కనీసం సిగ్గు కూడా లేకుండా మాట్లాడుతున్నారు. ప్రజలు చెప్పింది ప్రభుత్వం చేయాలి గానీ, ప్రభుత్వం చెప్పింది ప్రజలు వినరని గుర్తుంచుకోండి. అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చారు. చివరకు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, ఒక్కో వ్యక్తిపై రూ.3 లక్షల వరకు అప్పుల భారం పెట్టారు. జగన్‌రెడ్డి రాజు కాదు. ఆయన ప్రభుత్వం నియంతల జాగీరు కాదు. అసెంబ్లీ, మండలిలోనే పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ప్రజలు, ప్రతిపక్షాలు ఎంత గొంతుచించు కుంటున్నా, ముఖ్యమంత్రి, ఆయన మంత్రులు సిగ్గు, శరం లేకుండా దులుపుకు పోతున్నారు.

**బాబాయ్ హంతకులను శిక్షించలేని జగన్‌రెడ్డి ఉత్తరాంధ్ర ప్రజల్ని ఉద్ధరిస్తాడా?**

సొంత బాబాయ్ హత్య గురించి తేల్చి, దోషులను శిక్షించలేని జగన్ రెడ్డి, ఆయన ప్రభుత్వం మూడు రాజధానులతో ప్రజల్ని ఉద్ధరిస్తాడా? తన చెల్లెళ్లు ఇద్దరూ వివేకానందరెడ్డిని చంపిన వారిని శిక్షించాలని మొత్తుకుంటుంటే, జగన్ మాత్రం తనకేం సంబంధం లే ఓదన్నట్లు నటిస్తున్నాడు. జగన్‌రెడ్డికి నిజంగా సిగ్గు, శరం, పౌరుషముంటే వివేక హత్యకేసులో అసలు ముద్దాయిలను పట్టుకోలేని తన అసమర్థతకు సిగ్గుపడుతూ వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి. రాష్ట్రానికి, ప్రజలకు ఏం చేశావని మరలా నువ్వు 175స్థానాలు గెలుస్తావు జగన్‌రెడ్డి? వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 175సీట్లు కాదు, 17కూడారావు. ఉన్న ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు ఇవ్వలేని జగన్‌రెడ్డి, ఎవరికి దోచిపెట్టడానికి సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చాడు? రేషన్ పంపిణీకి వాహనాలు ఎందుకు? వాటివల్ల ప్రజలకు ఏమైనా ఒరిగిందా? విశాఖపట్నంలో మంత్రులపై దాడికి యత్నించింది జనసేన కార్యకర్తలు కాదు, ప్రజలే. అలాంటి ఘటనలు మున్ముందు మంత్రులకు మరిన్ని ఎదురవుతాయి. ప్రధానితో కాళ్ల బేరాలు ఆడటం తప్ప, జగన్ ఏనాడైనా ప్రత్యేకహోదా, రైల్వేజోన్, వెనుకబడిన జిల్లాలకు నిధులుసాధన గురించి మాట్లాడాడా? విశాఖపట్నంలో దసపల్లా భూములు, రుషికొండ, బేపార్క్ భూముల దోపిడీ సహా ఎక్కడైనా సెంటుభూమిని వదిలిపెట్టారా?

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక కులాలు, మతాలు,ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడంతప్ప,ఏం చేశాడు? ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తా కాదు జగన్‌రెడ్డి. ఆంధ్రా అభివృద్ధే ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం. జగన్ పాలనలో జరుగుతున్న అన్యాయాలపై ప్రజలు కూడా స్పందించాలి.ఒక్క పవన్‌కల్యాణో, చంద్రబాబో బయటకువస్తే సరిపోదు. జనమంతా దండెత్తితేనే జగన్ రాష్ట్రం వదిలిపారిపోతాడు. పోలీస్ వ్యవస్థను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు.జగన్‌రెడ్డికి ఊడిగం చేస్తున్న పోలీసులు,తామేం చేస్తున్నామో కాస్త ఆలోచించుకుంటే మంచిదని జలీల్ ఖాన్ హితవుపలికారు.

# ప్రభుత్వకుట్రలో భాగంగానే... అమరావతి రైతుల పాదయాత్రపై దాడి

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు



విజయవాడ(చైతన్యరథం), అక్టోబర్ 22: అమరావతి రైతుల పాదయాత్ర మీద పోలీసులు దాడి చేయడం ముఖ్యమంత్రి, మంత్రుల ఎత్తుగడలో భాగమేనని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. విజయవాడ మొగల్రాజుపురంలోని తన నివాసంలో బోండా ఉమా విలేకరులతో మాట్లాడుతూ... దేశంలో రాష్ట్రంలోఎంతోమంది పాదయాత్రలు చేస్తే రాని ఇబ్బంది రాష్ట్ర రాజధానికి భూములు ఇచ్చిన రైతులు చేస్తే సమస్యలు సృష్టించడమేమిటని ప్రశ్నించారు. రాజధాని రైతులు అమరావతి నుంచి అరసవెల్లికి దేవుడికి బాధలు చెబుదామని పాదయాత్ర ప్రారంభించారు. 40 రోజులు పూర్తవుతున్నా ఎక్కడా చిన్న అవాంతరం లేకుండా శాంతియుతంగా పాదయాత్ర కొనసాగిస్తుండగా, రాజమండ్రిలో ఎంపి ఏకంగా పెట్రోల్ ప్యాకెట్లు కూడా వేపించి రైతన్నలను భయభ్రాంతులకు గురిచేశారు, ఇదంతా కూడా పోలీసులు కళ్ళముందే జరుగింది. తాడేపల్లి ఆదేశాలను పాటిస్తున్న అధికారులు అమరావతి రైతులపై అడ్డగోలుగా దాడులు చేసేవారిని సమర్థిస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చెప్పాడని పోలీసు అధికారులు ప్రభుత్వానికి కొమ్ము కాస్తే, రేపు ప్రభుత్వం మారక మీరు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, సెంట్రల్ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి బెజ్జం జయపాల్, రాష్ట్ర బీసీ నాయకులు లుక్కా సాయిరాం గౌడ్, సెంట్రల్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి Sk.గౌస్ బాషా, గర్లపాటి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులు ఎన్నిసార్లు ఛీకొట్టినా బుద్ధి తెచ్చుకోని వైసీపీ ప్రభుత్వం

- ప్రాణాలను పణంగాపెట్టి పోరాటం చేస్తున్న రైతులు
- మాజీ మంత్రి పీతల సుజాత

అమరావతి, అక్టోబరు 22(చైతన్యరథం): న్యాయ స్థానాలు ఎన్నిసార్లు ఛీకొట్టినా వైసీపీ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవడంలేదని మాజీ మంత్రి పీతల సుజాత మండిపడ్డారు. అమరావతే ఏకైక రాజధానిగా వుండా లని అమరావతి టు అరసవెల్లి రైతులు చేస్తున్న పాద యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని శనివారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రాజధానుల జగన్నాటకం బయటపడుతుందని వైసీపీ గుండాలను, పోలీసులను అడ్డుపెట్టుకుని అమరావతి మహిళా రైతులపై దాడులు చేస్తూ భయపెట్టి పాద యాత్రను ఆపాలని చూస్తుందన్నారు. అమరావతి పాదయాత్ర వైజాగ్ చేరుకుంటే వైసీపీ నాయకులు అక్కడ చేసిన కబ్జాలు భయటపడతాయన్న భయం వారిని పట్టుకుందని తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి పెద్దఎత్తున అమరావతి రైతుల యాత్రకు మద్దతు లభి స్తుందన్న ఆందోళనకూడా వారిలో నెలకొన్నట్లు పేర్కొ న్నారు. అందువల్లే కుట్రలు, దాడులు చేసి యాత్రను అడ్డుకోవాలని వైసీపీ ప్రభుత్వం చూస్తోందని మండిప



డ్డారు. పాదయాత్ర చేస్తున్న రైతులకు రక్షణ కల్పించవ లసిన పోలీసులు హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి వైసీపీ గుండాలకు కల్పిస్తూ, మహిళా రైతుల మీద దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రాణాలను పణంగాపెట్టి పోరాటం చేస్తున్న రైతులు**

1000 రోజులుగా ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం, ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతి కోసం మహిళా రైతులు, రైతు కూలీలు తమ కుటుం బాలను, జీవితాలను పణంగా పెట్టి పోరాటం చేస్తు న్నారని కొనియాడారు. వారందరికీ కుల, మత, పార్టీలకతీతంగా ప్రతిచోటా అపూర్వమైన స్వాగతం పలుకుతున్నారని తెలిపారు.

మొన్న రాజమండ్రి బ్రిడ్జి మీద నుంచి పాదయాత్ర జరగకూడదని వైసీపీ ప్రభుత్వం కుట్ర చేస్తే అమరా వతి రైతులు ఎక్కడా వెను కడుగు వేయలేదన్నారు. గామన్ బ్రిడ్జి మీదుగా 8 కిలోమీటర్ల మేర మొత్తం 50 వేల మందితో యాత్ర కొనసాగిందన్నారు. ఈ ప్రభం జనం చూసిన వైసీపీ ప్రభుత్వం ఏలాగైనా యాత్రను ఆపి ఉత్తరాంధ్రలో అడుగుపెట్టనివ్వకూడదని విశ్వ ప్రయత్నాలు చేస్తోందని మండి పడ్డారు. పాదయాత్ర వైజాగ్‌కు చేరుకుంటే వీళ్ళ భూకబ్జాలు భయటపడటం తో పాటు ఉత్తరాంధ్రలో మూడు రాజధానులపై వ్యతిరేకత ఉందని బయటపడుతుందని భయం అన్నారు. అందుకే రౌడీ మూక లతో దాడులు చేసి యాత్రను ఆపాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో పోలీసులు ఐపీసీ అమలు చేయకుండా జేపీపీ అమలు చేస్తున్నారని, వీళ్ళంతా రేపు న్యాయ స్థానం ముందు దోషులుగా నిలబడవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతానికి యాత్రకు విరామం మా త్రమే ప్రకటించారని, హైకోర్టు ఆదేశాల అనంతరం ప్రభంజనంలా అమరావతి పాదయాత్ర కొనసాగుతుం దని సుజాత స్పష్టం చేశారు.

# హిందూ ధర్మం అంటే జగన్‌కు ఎందుకింత కక్ష?

**టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేష్**

అమరావతి, అక్టోబరు 22(చైతన్యరథం): హిందూ ధర్మం అంటే జగన్‌కు ఎందుకింత కక్ష అని తెలుగు దేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేష్ ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయ న మాటలు యథాతథంగా... అల్లూరి సీతారామరాజు జిల్లా ఎట్టిపాక మండలం పురుషోత్తమపట్నం గ్రామం లోని రాములవారికి చెందిన భూములు కొట్టేయడం అన్యాయం. భద్రాచలం రాములవారి దేవాలయం తెలంగాణలో ఉన్నప్పటికి ఆ ఆలయ భూములు ఏపీలో ఉన్నాయి. సోమరాజు పురుషోత్తమదాస్ అనే వీర భక్తుడు ఆలయానికి ఇచ్చిన భూములకు ఎసరు పెట్టారు. 917 ఎకరాల రాములవారి భూమికి పాసు పుస్తకాలు ఉన్నా కొట్టేయడానికి సిద్ధమయ్యారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ భూములకు రక్షణ ఉండగా, నేడు రక్షణ కరువైంది. కొట్టేస్తున్న పెద్ద తలకాయ వివరాలు త్వరలో బయట పెడతాం. అనేకచోట్ల దేవుడి మాన్యాలను ప్రభుత్వం మింగేస్తోం ది. దేవాదాయ శాఖవారు ఈ భూమికి వెంటనే కంచె వేసి దేవాలయ భూముల్ని కాపాడాలి. ఎండోమెంట్ వెంటనే చర్యలు తీసుకోవాలి. వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే ముట్టడి కార్యక్రమం చేపడతాం. రాష్ట్రంలో 232చోట్ల దేవాలయాలపై దాడులు జరిగి నా చర్యలు శూన్యం. ఏ గుడికి ఎంతనష్టం వాటిల్లిం దో లెక్కలున్నాయి. వైసీపీ నాయకుల నేతృత్వంలోనే కబ్జాపర్వం నడుస్తోంది. ప్రభుత్వం అండదండలతో వైసీపీకి చెందిన ఎటపాకలోని ఓ పెద్ద తలకాయ



రాముడి భూములను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నాడు. ఈయన దేవుడి భూముల్లో ఇల్లు నిర్మాణం చేసుకుం టూ ఇతరులను కూడా నిర్మించుకోవాలని ప్రోత్సహి స్తున్నాడు. దేవుడి భూములలో నిర్మాణాలు తగదని ఎవరైనా రాముడి భక్తులు గానీ, అధికారులు గానీ అడిగితే భూములు కావాలనుకుంటే రాముడ్నే వచ్చి అడగమను అని వ్యంగంగా మాట్లాడటం రామ భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్లే. ప్రశ్నించిన వారిపై ఎదురుదాడికి దిగుతున్నారు. ఎండోమెంట్ అధికారులను దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాముడి పేరుతో ఎగతాళి చేస్తూ వెకిలి చేష్టలు చేస్తున్నారు. ఒకటి లేదా రెండెకరాలైతే ఏదో కాకతాళీయంగా కక్కుర్తిపడ్డారని అనుకోవచ్చు. ఏకంగా 917ఎకరాలు,వందల కోట్ల విలువైన భూము లను కాజేయాలనుకోవడం అన్యాయం. ఇంత మొత్తం లో ఆక్రమణలంటే రాష్ట్రంలో ఎవరి హస్తముంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట పడాలి. జగన్ దేవుడి దయ ఉండాలని చెబుతూనే దేవుడి మాన్యాలకు ఎసరు పెడుతున్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులను వేధించడంపై ఉన్న శ్రద్ధ ప్రజల బాగోగులపై ఎందుకు పెట్టడంలేదని జగన్‌ని దూండి రాకేష్ ప్రశ్నించారు.



# బిసి లను వంచించిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి

## విజయవాడలో అర్ధనగ్న ప్రదర్శన



విజయవాడ(చైతన్యరథం), అక్టోబర్ 22: విజయవాడలోని జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణలో వైసీపీ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్ర బీసీ నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి అధ్యర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా గురుమూర్తి మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీలకు వెన్నుముక లాగా ఉంటానని నమ్మించి ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే బీసీల వెన్ను విరిచాడని విమర్శించారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు దక్కవలసిన నిధులను దారి మళ్లించాడని,బీసీ కార్పొరేషన్‌తో సహా బీసీ పథకాలన్నింటినీ తుంగలో తొక్కారని అన్నారు. బీసీ కార్పొరేషన్‌ను 56కులాల కార్పొరేషన్ వారిగా విభజించి, వాటిని నిధులను దారి మళ్ళించి, కేవలం 56 కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లను నియమించి నిధులు విధులు లేకుండా నిర్వీర్యంచేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్,రాష్ట్ర టిడిపి కార్యదర్శి సింహాద్రి కనకాచారి మాట్లాడుతూ అన్ననందమూరి తారకరామారావు గారి దగ్గర నుండి ఈనాటి చంద్రబాబుగారి వరకు బీసీలను రాజకీయంగా విద్యాపరంగా ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లారని అన్నారు.అన్న నందమూరి తారక రామారావు మొట్టమొదటిసారిగా చట్టసభల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్ ఇస్తే, చంద్రబాబు గారి హయాంలో 33 శాతానికి పెంచారని, జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 23 శాతానికి దిగజార్చారని అన్నారు. ఈకార్యక్రమంలో బిసి నాయకుడు పామర్తి కిషోర్‌బాబు,శొంఠి శివరాంప్రసాద్,వల్లూరి మధుసూదన్‌రావు, కొక్కెర తిరుపతయ్య, మోర్ల ప్రసాద్, కందుల కృష్ణ, నారగని వెంకటేశ్వరరావు, పడమటి రామకృష్ణ, వీరంకి కుటుంబరావు, లుక్కా అరుణ్‌కుమార్, పిల్లి వసంతరావు, పామర్తి మోహన్‌రావు, జంపని చిన్ని, వీరంకి నాగార్జున, యార్లగడ్డ శ్రీనివాసరావు, పామర్తి బాబి, బెజవాడ హనుమంతరావు,నాగరాజు, వెంకటేశ్వరరావు, మాదు శోభన్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

### గీత కార్మికుల సమస్యలను పరిష్కరించండి

కల్లుగీత కార్మికుల సమస్యలపై ప్రసాదంపాడులోని ఎక్సైజ్, ప్రొహిబిషన్ కమిషనర్ కార్యాలయంలో 18 సమస్యలపై మెమోరాండం ఇచ్చి నిరసన తెలిపారు. తెలుగుదేశంపార్టీ గౌడ సంఘం నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ కల్లుగీత కార్పొరేషన్ను పునరుద్ధరించి నిధులు కేటాయించడం ద్వారా గీత కార్మికులను ఆదు కోవాలని కోరారు.. బిసి అట్రాసిటీ చట్టం ఏర్పాటు చేయాలని, కల్లు అమ్మకాలు జరిగే సమయంలో వేధిం పులకు గురిఅవుతున్న మహిళలు మరియు కార్మికులు అందరికీ బిసి అట్రాసిటీ చట్టం ఏర్పాటు చేయాలి కోరారు. గీత కార్మికులకు ఈఎస్ఐ కార్డులు (ప్రభుత్వ కార్మిక హాస్పటల్ నందు) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# నరేంద్రకు ప్రముఖుల పరామర్శ

గుంటూరు (చైతన్యరథం), అక్టోబర్ 22: ఏపి సిఐడి చేతిలో కస్టోడియల్ టార్చర్ కు గురైన టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్రను పలువురు టిడిపి ప్రముఖులు, జర్నలిస్టులు పరామర్శించారు. సిఐడి చట్టవ్యతిరేక చర్యను తీవ్రంగా ఖండిస్తూ నరేంద్రకు సంఘీభావం ప్రకటించారు. నరేంద్రను పరామర్శించిన వారిలో టిడిపి సీనియర్ నేతలు టిడి జనార్దన్, నిమ్మల రామానాయుడు, దువ్వారపు రామారావు, బిటి నాయుడు, దామచర్ల జనార్దన్, బీదా రవిచంద్రయాదవ్, నెట్టెం రఘురామ్, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, ఇంటూరి నాగేశ్వరరావు, కోవెలమూడి రవీంద్ర, నజీర్ అహమ్మద్, యాగంటి దుర్గారావు, కనపర్తి శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీరాంప్రసాద్, పినెపే ఈశ్వర్, కొమ్మారెడ్డి కిరణ్, పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు, ధనేకుల రామకృష్ణ తదితరులు ఉన్నారు.











# మహాపాదయాత్రకు తాత్కాలిక విరామం

- **పోలీసుల వేధింపు చర్యలకు నిరసనగా నిర్ణయం**
- **న్యాయస్థానంలోనే తేల్చుకోవడానికి సిద్ధం**
- **ఐకాస నేతల సమావేశంలో కీలక నిర్ణయం**



రామచంద్రాపురం (చైతన్యరథం), అక్టోబర్ 22: మహాపాదయాత్ర సందర్భంగా రాజధాని రైతులపై పోలీసుల వేధింపు చర్యలు, దాడికి నిరసనగా అమరావతి రాజధాని రైతులు పాదయాత్రను నిలుపుదల చేశారు. పోలీసుల తీరుపై న్యాయస్థానంలోనే తేల్చుకుని తిరిగి పాదయాత్ర ప్రారంభిస్తామని రైతుల ప్రకటించారు. రామచంద్రపురంలో జరిగిన ఐకాస నేతల సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. పాదయాత్రకు దాదాపు 4 రోజులు తాత్కాలిక విరామం మాత్రమే అని ఐకాస ప్రకటించింది. న్యాయస్థానానికి సెలవులు ఉన్నందున అంతవరకు పాదయాత్ర నిలుపుదలకు నిర్ణయించామని తెలిపారు. కోర్టు నుంచి మార్గదర్శకాలు తీసుకుని అరసవల్లి వరకు పాదయాత్ర కొనసాగించాలని ఐకాస నిర్ణయించింది. రైతుల పాదయాత్రకు ఉదయం నుంచి పోలీసుల ఆంక్షలు విధిస్తున్నారు. రైతులు రామచంద్రాపురంలో బస చేస్తున్న విజయ ఫంక్షన్ హాల్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. దేవుని రథం నిలిపి ఉన్న రామచంద్రపురం పట్టణం లోకి వెళ్లి రైతులు పాదయాత్ర ప్రారంభించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బస చేసిన కళ్యాణ మండపం నుంచి రైతులను బయటికి రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. రైతులను కలిసేందుకు బయట వారెవ్వరినీ అనుమతించడం లేదు. సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్నవారిని ఎక్కడికక్కడ అడ్డుకుంటు న్నారు. దీంతో రైతులు బసచేస్తున్న కల్యాణ మండపం వద్ద ఉద్రిక్తత నెలకొంది. అమలాపురం డీఎస్పీ మాధవరెడ్డి నేతృత్వంలోని పోలీసుల బృందం రైతులు బస చేస్తున్న కళ్యాణమండపాన్ని చుట్టిముట్టింది. ఈ క్రమంలో పోలీసుల తీరును నిరసిస్తూ రైతులు పాదయాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించారు. మాహిళలను పోలీసులు తీవ్రంగా గాయపరిచారని అమరావతి ఐకాస నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల భద్రత పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నామని తెలిపారు.

పాదయాత్రకు తాత్కాలిక విరామం మాత్రమే ప్రకటించామన్న ఐకాస నేతలు... తదుపరి కార్యాచరణ చర్చించి ప్రకటిస్తామని స్పష్టం చేశారు. అడ్డంకులన్నీ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. న్యాయస్థానాల్ని ఆశ్రయించి తదుపరి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. రైతులను మట్టుపెట్టే విధంగా పోలీసు, ప్రభుత్వ చర్యలు ఉన్నాయని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగానే తాత్కాలిక విరామమని ఐకాస నేతలు స్పష్టంచేశారు. పోలీసులు మహిళలను తీవ్రంగా గాయపరిచారు. మహిళల భద్రత పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నాం. పాదయాత్రకు తాత్కాలిక విరామమే ప్రకటించాం. తదుపరి కార్యాచరణపై చర్చించి ప్రకటిస్తాం. అడ్డంకులన్నీ కోర్టు దృష్టికి తీసుకెళ్తాం. కోర్టును ఆశ్రయించి తదుపరి నిర్ణయం ప్రకటిస్తాం. రైతులను మట్టుపెట్టేలా పోలీసు, ప్రభుత్వ చర్యలు ఉన్నాయి. మహిళలపై దాడులకు నిరసనగానే తాత్కాలిక విరామమని అమరావతి ఐకాస నేతలు తెలిపారు.

## న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించడమే!

జెఎసి సమావేశం అనంతరం అమరావతి బహుజన జెఎసి అధ్యక్షులు పోతుల బాలకోటయ్య విలేకరులతో మాట్లాడుతూ.... నూటొక్క మొట్టికాయ లను పాటించని ప్రభుత్వం పాదయాత్రపై హైకోర్టు ఆంక్షలను సాకుగా చూపి ఉక్కు పాదం మోపటం ప్రజాస్వామ్య హక్కుల భక్షణ, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడమేనని అన్నారు. ఐడీ కార్డులు చూపాలంటూ, పాదయాత్ర మద్దతు దారులు దగ్గరికి రాకూడదు అంటూ హంగామా చేయటం దారుణ మన్నారు. ప్రతిపక్ష హెూదాలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలు తోడు రాకుండానే పాదయాత్ర చేశారా? అప్పటి చంద్రబాబు ప్రభుత్వం రక్షణగా నిలవలేదా? అని ప్రశ్నించారు. గతంలో జరిగిన చంద్రబాబు వస్తున్నా మీకోసం పాదయాత్ర లో అప్పటి ప్రభుత్వం సహకరించ లేదా? దేశంలో జరుగుతున్న రాహుల్ జోడో యాత్ర, షర్మిల,బండి సంజయ్, రేవంత్ రెడ్డిల పాదయాత్రలకు తెలంగాణా ప్రభుత్వం ఇలాంటి అడ్డంకులు అడ్డు పెడుతోందా ? అరసవల్లి మహాపాదయాత్ర పూర్తిగా జరిగితే ప్రభుత్వ పీఠం కదులుతుందన్న భయంతోనే ఆటంకాలు కల్పిస్తున్నారని బాలకోటయ్య ఆరోపించారు.





# జాతీయం

## NATIONAL NEWS

# రోజ్‌గార్ మేళా ప్రారంభించిన ప్రధాని మోడీ

## పది లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు



న్యూఢిల్లీ, అక్టోబరు 22: కేంద్ర ప్రభుత్వం 10 లక్షల ఉద్యోగ నియామకాలకు సంబంధించి రోజ్‌గార్ మేళాను శనివారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ మేళాలో 75వేల మందికి పైగా నియామక పత్రాలను అందజేస్తారు. పీఎం రోజ్ గార్ 2022 రిక్రూట్ మెంట్ పథకాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మెదీ ప్రారంభించారు. ఎంపికైన అభ్యర్థులు భారత ప్రభుత్వంలోని 38మంత్రిత్వ శాఖలు, ఇతర విభాగాల్లో పనిచేస్తారు. కేంద్రంలో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ స్థాయిలో సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్స్, పోలీస్ విభాగాల్లో ఎస్సై, కానిస్టేబుల్, ఎల్డీసీల పోస్టులను భర్తీ చేస్తారు. అలాగే స్టెనో, పీఏ, ఇన్‌కమ్ టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, ఎంటీఎస్ ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తారు. నియామకాలు నేరుగా సంబంధిత మంత్రిత్వ శాఖలు, ఎస్ఎస్‌సీ, యూపీఎస్‌సీ, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డుల ద్వారా జరుగుతాయి. వచ్చే 18నెలల్లో ప్రభుత్వం ఈ నియామకాలను పూర్తి చేస్తారు.

కాగా, దేశ వ్యాప్తంగా జరిగే ఈ రోజ్‌గార్ మేళా డ్రైవ్‌లో పలువురు కేంద్ర మంత్రులు కూడా పాల్గొంటారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,మన్ సుఖ్ మాండవియా, అనురాగ్ ఠాకూర్, పీయుష్ గోయల్ తోపాటు మరికొందరు మంత్రులు, ప్రజా ప్రతినిధులతో పాటు ఎంపీలు తమతమ నియోజకవర్గాల్లో యువతకు నియామక పత్రాలు అందిస్తారు. రోజ్‌గార్ మేళా నిర్వహించడంపై నిరుద్యోగ యువతసంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# రోడ్డు ప్రమాదంలో 15 మంది కూలీల దుర్మరణం

భోపాల్, అక్టోబరు 22: మధ్యప్రదేశ్‌లోని రీవా జిల్లాలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 15 మంది కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్ పూర్ నుంచి దాదాపు 100 మంది ప్రయాణికులతో వెళుతున్న బస్సు వేగంగా దూసుకెళ్లి లారీని ఢీకొట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. బస్సులో ప్రయాణిస్తున్న మరో 40 మంది గాయపడ్డారు. ప్రమాద ధాటికి బస్సు ముందుభాగం నుజ్జునుజ్జు అయ్యింది. మృతులంతా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన కూలీలుగా పోలీసులు గుర్తించారు. దీపావళి పండుగ సందర్భంగా ఈ కూలీలంతా తమ స్వస్థలాలకు వెళ్తున్నారని చెప్పారు.

# రాజస్థాన్‌లో బౌద్ధ మతంలో చేరిన 250 దళిత కుటుంబాలు

బారన్(రాజస్థాన్), అక్టోబరు 22: రాజస్థాన్‌లోని బారన్ జిల్లా భులోన్ గ్రామంలో 250 దళిత కుటుంబాల వారు బౌద్ధ మతంలో చేరారు. ఈ నెల 5న గ్రామంలోని దళిత యువకులు దుర్గాదేవికి పూజలు చేసి హారతి ఇచ్చారు. దీంతో ఆగ్రహించిన అగ్ర కులస్థులు కొందరు వారిపై దాడి చేసి కొట్టారు. దళితులు ఉన్నతాధికారులకు, రాష్ట్రపతి కార్యాలయానికి, స్థానిక పోలీసు ఫిర్యాదు చేశారు. 15 రోజులు గడిచిపోయినా ఫలితం లేకపోవడంతో గ్రామంలోని దళిత కుటుంబాలు సమావేశమై హిందూ మతాన్ని వదిలి బౌద్ధం స్వీకరించాలన్న నిర్ణయానికి వచ్చారు. అందరూ కలిసి గ్రామంలో ఆక్రోష్ ర్యాలీ నిర్వహించారు. తర్వాత ఇంటికెళ్లి అప్పటి వరకు పూజలు చేసిన దేవతల బొమ్మలు, చిత్ర పటాలను తీసుకెళ్లి సమీపంలోని బేతిల్ నదిలో కలిపారు. దళితులపై దాడులు పెరిగిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మతం మార్చుకున్నట్లు వారు చెప్పారు.

# మెట్రో నగరాల్లో జోరుగా దీపావళి షాపింగ్

## కిక్కిరిసిన వస్త్ర, టపాసుల దుకాణాలు




న్యూఢిల్లీ, అక్టోబరు 22: దీపావళి పండుగ నేపథ్యంలో ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో షాపింగ్ కోసం శనివారం జనంపోటెత్తారు. వస్త్ర దుకాణాలు, షాపింగ్ మాల్స్, స్వీట్ షాపులు, క్రాకర్స్ అవుట్‌లెట్స్‌ల్లో జనం కిక్కిరిసి కనిపిస్తున్నారు. షాపింగ్ మాళ్లు, దుకాణాలు ఉన్న ప్రధాన బజార్లన్నీ జనాలతో నిండిపోయాయి. నడవడం కూడా కష్టమైపోయింది. దేశ వ్యాప్తంగా అంతటా ఇదే పరిస్థితి నెలకొంది. చిన్న చిన్న పట్టణాలలో కూడా జనం రద్దీ మరీ ఎక్కువగా ఉంది. జనం తాకిడికి దుకాణ సముదాయాలన్నీ కళకళలాడుతున్నాయి. తమిళనాడు రాజధాని చెన్నైలోని టీ-నగర్ ఏరియాలోని వాణిజ్య ప్రాంతాల్లో అయితే జనం ఇసుకపోస్తే రాలనంతగా పోగయ్యారు. షాపింగ్ మాల్స్ మధ్య ఉన్న వీధుల్లో కూడా అడుగు తీసి అడుగుపెట్టే పరిస్థితిలేదు.




# బ్రిటన్ ప్రధాని రేసులో ముందున్న రిషి

## తెరపైకి వచ్చిన మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్



లండన్: బ్రిటన్ మాజీ ఆర్థిక మంత్రి రిషి సునాక్ లిజ్ ట్రస్ స్థానంలో తదుపరి యుకె ప్రధానమంత్రిగా పోటీలో ముందువరసలో నిలిచారు. గతంలో అతను చివరిసారి నావిగేట్ చేయడంలో విఫలమయ్యాడు. భారత కాలమానం ప్రకారం శనివారం రాత్రి 11.30 గంటలకు బిబిసి ట్రాకర్ ప్రకారం 100 మంది ఎంఎలు సునాక్‌కు మద్దతు ప్రకటించారు. కన్జర్వేటివ్ పార్టీకి 357 మంది సభ్యుల బలం ఉండగా, అతనికి ఇప్పటికే 122మంది మద్దతు ఇచ్చారు. మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ ఈ ట్రాకర్‌లో తర్వాత స్థానంలో ఉన్నారు. బోరిస్ జాన్సన్ కరేబియన్‌లో సెలవుల తర్వాత శనివారం తొలిసారిగా లండన్‌లో అడుగు పెట్టారు. సోషల్ మీడియా ప్రచారానికి వచ్చినప్పుడు పెన్నీ మోర్డాంట్ అనే 23ఏళ్ల ఎంపి మొదటిగా ఆయన మద్దతునిస్తూ జీవన వ్యయాన్ని అర్థం చేసుకునే వ్యక్తిగా జాన్సన్ ను అభివర్ణించింది. తాజా మాజీ ప్రధాని లిజ్ ట్రస్ లిజ్ ట్రస్ పన్ను తగ్గింపు కోసం రూపొందించిన ప్రణాళికలను అమలుచేయడంలో విఫలమయ్యారు. అందుకోసం అవసరమైన నిధులను సమకూర్చడంలో ఆమె వైఫల్యం చెందారు. యుకెలో అతితక్కువ కాలం ప్రధానిగా లిజ్ ట్రస్ చరిత్ర సృష్టించారు. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో పార్టీలు చేసుకోవడం వంటి వరుస ఆరోపణల కారణంగా బోరిస్ జాన్సన్ మూడేళ్లపాటు పనిచేసిన తర్వాత జూలైలో రాజీనామా చేశారు. నాయకత్వ పోటీ నియమాలను నిర్ణయించే పార్టీ ప్యానెల్ - 1922 కమిటీతో తాను ఏకీభవిస్తున్నట్లు లిజ్ ట్రస్ ప్రకటించింది. వచ్చే వారంలో నాయకత్వ పోల్ నిర్వహించ బడుతుంది. నూతన ప్రధాని ఎన్నికకు నామినేషన్లు అక్టోబర్ 24 సోమవారం ముగుస్తాయి. తుది బ్యాలెట్‌లో ఉండాల్సిన 100 నామినేషన్లను ఇమెయిల్ ద్వారా లేదా భౌతికంగా సమర్పించవచ్చు. యుకె పార్ల మెంట్ వెబ్‌సైట్‌లో ఈమేరకు నిబంధనలను ప్రకటించారు.



# పాకిస్థాన్‌లో 27.17శాతానికి చేరిన ద్రవ్యోల్బణం



ఇస్లామాబాద్: వినాశకరమైన వరదలు, నాసిరకం ఆర్థిక వ్యవస్థతో పాకిస్తాన్ వార్షిక ద్రవ్యోల్బణం ఈవారం గరిష్ఠంగా 27.13 శాతానికి చేరుకుంది. దేశంలో వారాంతపు ద్రవ్యోల్బణం 0.35 శాతం పెరగగా, వార్షిక రేటు 27.13 శాతంగా ఉందని ఎక్స్ ప్రెస్ ట్రిబ్యూన్ నివేదించింది. ఫెడరల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ వారాంతపు ద్రవ్యోల్బణం నివేదిక ప్రకారం ఇటీవల వారంలో కనీసం 23 నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి, 14 వస్తువుల ధరలు తగ్గాయి. 14 వస్తువుల ధరలు స్థిరంగా ఉన్నాయి.

ఇటీవలి వారాల్లో ఉప్పు ధరలు 4.84 శాతం, టొమాటో ధరలు 2.63శాతం, డ్రై పాలధరలు 2.22 శాతం, టీ ధరలు 1.24 శాతం, తాజా పాల ధరలు 1.23 శాతం, కట్టెల ధరలు 1.57 శాతం పెరిగాయి. కాగా బంగాళదుంపల ధరలు 1.88 శాతం, ఎల్‌పీజీ ధరలు 0.45 శాతం పెరగ్గా, పప్పు ధరల్లో 3.63 శాతం పెరుగుదల నమోదైంది. ఇటీవలి వారాల్లో 14 నిత్యావసర వస్తువుల ధరలు స్థిరంగా ఉన్నాయని ది ఎక్స్ ప్రెస్ ట్రిబ్యూన్ నివేదించింది.

గత వారంలో Rs.17,732 వరకు నెలవారీ ఆదాయం కలిగిన సమాజంలోని వర్గాల ద్రవ్యోల్బణం రేటు 22.65 శాతం, Rs.22,889 నుండి ఆదాయం కలిగిన సమూహం యొక్క ద్రవ్యోల్బణం రేటులో 26.14 శాతంగా ఉంది. అదేవిధంగా నెలకు Rs.29,518 నుండి Rs.44,175 వరకు సంపాదిస్తున్న వారి ద్రవ్యోల్బణం రేటు 32.48 శాతం వరకు పెరిగింది. ఇదిలా ఉండగా, Rs.44,176 కంటే ఎక్కువ ఆదాయం ఉన్న గ్రూప్‌లో ద్రవ్యోల్బణం 32.58 శాతం పెరిగిందని ది ఎక్స్ ప్రెస్ ట్రిబ్యూన్ నివేదించింది.

భారీ వరదలతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్తాన్లో ప్రకృతి వైపరీత్యం దాని ఆర్థిక వ్యవస్థను మరింత సంక్షోభం అంచుకు నెట్టింది. దేశాన్ని పునర్నిర్మించ దానికి అదనపు నిధుల కోసం పాకిస్తాన్ వెతుకుతోంది.

## పట్టభద్రుల అభ్యర్థి శ్రీకాంత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



ఆత్మకూరు (చైతన్యరథం) అక్టోబర్ 22: రాబోయే రోజుల్లో జరిగే పట్టభద్రుల అభ్యర్థి ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రేణులకు నేతలు సూచించారు. శనివారం సాయంత్రం నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండల కేంద్రంలో ఎన్టీఆర్ జంక్షన్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపు కొరకు పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా మండల టీడీపీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్ మాజీ జిల్లా కార్యదర్శి బాణా శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి జడపల్లి దయాకర్ గౌడ్, ఆత్మకూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కొర్రపాటి మంజుల, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు సుబ్బానాయుడు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉక్కాల శ్రీనివాసులు, కనుమూరు సుధాకర్ రెడ్డి, మెట్టు విజయ కృష్ణారెడ్డి, ఐ టిడిపి మండల కో ఆర్డినేటర్ గువ్వాడి చంద్రశేఖర్, షేక్ రసూల్, మారెళ్ళ శ్రీనివాసులు, చెంచు భాస్కర్ నాయుడు, జాజుల కృష్ణయ్య, సమాధి మధు, కల్లూరి కృష్ణ, పెమ్మసాని సురేంద్ర నాయుడు, ఫయాజ్, ఆసిఫ్, తిరగాబత్తిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలి

● శ్రేణులకు టీడీపీ నేతల పిలుపు



గుంటూరు: (చైతన్యరథం) అక్టోబర్ 22: 2024లో పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర శ్రేణులకు సూచించారు. నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి అధ్యర్యంలో పశ్చిమ నియోజకవర్గ అనుబంధ సంఘాల సమావేశం శనివారం గుంటూరులో నిర్వహించారు. అనుబంధ సంఘాల కార్యక్రమాల నిర్వహణ, సభ్యత్వ నమోదు, వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై అనుసరించాల్సిన వ్యూహాలు గురించి శ్రేణులతో చర్చించారు. ఈ సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వైసీపీ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలపై తీవ్ర వ్యతిరేకం వ్యక్తమవుతోందని, బీసీ, ఎస్సి, ఎస్టి, మైనారిటీ, యువత, మహిళా వర్గాలకు గత టీడీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు, వైసీపీ ప్రభుత్వం ఆయా వర్గాలకు చేసిన ద్రోహం గురించి అనుబంధ సంఘాల ద్వారా ప్రజలలోకి బలంగా తీసుకెళ్లి, ప్రజల తరపున పోరాడాలని కోరారు. ప్రతి నెల అనుబంధ సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసుకొని తదుపరి కార్యాచరణ రూపొందించుకోవడం, ముఖ్యంగా యువతను, మహిళలను పార్టీ వైపు మొగ్గు చూపేలా చేయటం చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు కోసం ప్రజలు ఆసక్తిగా ఉన్నారని, వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలలో ఒక విధమైన నిస్తేజం ఆవహరించినట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయటమే తమ లక్ష్యంగా టీడీపీ క్యాడర్ పని చేయాలని రవీంద్ర సూచించారు. అనంతరం సింహాద్రి కనకాచారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసురావటమే లక్ష్యంగా పార్టీ అనుబంధ సంఘాల ద్వారా పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి పార్టీని బలోపేతం చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, ప్రతి నెలా కమిటీ సమావేశాలు జరిగేలా చూడటం, అనుసరించాల్సిన ప్రణాళికలు సిద్ధంచేసుకోవాలని కోరారు. వైసీపీ ప్రజల వ్యతిరేక విధానాలు ఎండ కడుతూ పార్టీ వైపు అన్ని వర్గాల ప్రజలను మళ్లేలా చేయాలని, టీడీపీ సభ్యత్వాలను అధిక సంఖ్య లో చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు దాసరి జ్యోతి, ఉప్పల రామారావు, ధర్మ తేజ, చంద్రగిరి బాబు,డి. యాకోబు, షేక్ అబ్దుల్ రహీం, డివిఎస్ సుభాష్, ప్రధాన కార్యదర్శులు గంటా మౌళిక, యు.ధర్మారావు, జమ్ముల గణేష్, షేక్ ఖాసీం, షేక్ అబ్దుల్ కరీమ్, పి.ఆరోగ్యారావు, పి. ఆంజనేయులు పాల్గొన్నారు.

## వాల్మీకి, బోయల భవిష్యత్తుకు మరణ శాసనం రాసేలా జగన్‌రెడ్డి ప్రభుత్వ జీ.ఓ విడుదల

● మండిపడ్డ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 22: రాష్ట్రంలో లక్షలాది వాల్మీకి,బోయల భవిష్యత్తుకు మరణ శాసనం రాసే విధంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జీ. ఓ విడుదల చేసిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. శనివారం ఉదయం ఆయన అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని బింటోఒరియా, వాల్మీకి/బోయల స్థితి గతులను అధ్యయనం చేయడానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్ కుమార్ నేతృత్వంలో నియమించిన ఏక సభ్య కమిషన్ ను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. సదరు జి.ఓ విడుదలలో ఉన్న అంతర్యమేమిటో, రాజకీయ కుట్ర కోణం ఏంటో ప్రజలకు తెలియజేయాలని సూటిగా జగన్‌రెడ్డిని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉన్న వాల్మీకి, బోయల సామాజిక, ఆర్థిక,విద్య విషయాలపై సమగ్రమైన అధ్యయనం చేయించారన్నారు. అలాగే భారతదేశంలో ఉండే అత్యంత ప్రాచీనమైన 33 ఆటవిక తెగల్లో వాల్మీకి, బోయ కూడా ఒక తెగ అని స్పష్టంగా తేల్చిచెప్పిందన్నారు. ప్రముఖ ఆంత్రోపాలజిస్ట్ ప్రొఫెసర్ సత్యపాల్ గతంలోనే దాదాపు 11 నెలలు రాష్ట్రమంతా తిరిగి, వాల్మీకుల మూలాలను శోధించి సమగ్రమైన నివేదికను ప్రభుత్వానికి అందించారన్నారు. వందల సంవత్సరాల చరిత్ర, శాసనాలను ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీ స్పష్టంగా ఉదహరించిందని, ఇంతకంటే గొప్పగా వాల్మీకుల చరిత్రను మరెవరూ అధ్యయనం చేయలేదని కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రొఫెసర్ సుబ్రమణ్యం కమిటీ నియమించి, వాల్మీకి, బోయలపై ఒక తప్పుడు నివేదికను అందించి వాల్మీకులకు అన్యాయం చేశారన్నారు. 1871లో బ్రిటిష్ హయాంలోనే బోయలను గిరిజనతెగ కింద గుర్తించారన్నారు. వేటతో పాటు అటవీ ఉత్పత్తులను సేకరించి బతికే తెగగా గుర్తించిందన్నారు. ఇప్పుడు కొత్తగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు ఈ అంశాన్ని కారెం శివాజీ నేతృత్వంలోని రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్‌కు పంపించి, క్యాబినెట్‌లో కూడా తీర్మానం చేశారన్నారు. అలాగే 2017లోనే వాల్మీకి/బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని శాసనసభ, మండలిలో కూడా తీర్మానం చేసి కేంద్రానికి పంపించామన్నారు. ప్రతిపక్షంలో ఉన్న జగన్‌రెడ్డి పాదయాత్రలో వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తానని ఇచ్చిన హామీ మర్చిపోయావా? అంటూ ప్రశ్నించారు. మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే తీర్మానం చేస్తానని చెప్పి, ఇప్పటికి ఎన్ని అసెంబ్లీ సమావేశాలు జరిగాయి జగన్ రెడ్డి అంటూ నిలదీశారు. కేంద్రంపై ఒత్తిడి తెస్తానని చెప్పావ్, మూడేళ్లలో ఎన్ని సార్లు కేంద్ర పెద్దలను కలిసినా వాల్మీకుల ప్రస్తావన ఎందుకు తీసుకురాలేదని ఆయన మండిపడ్డారు. చెత్తబుట్టలో పారబోసే చిత్తుకాగితం లాంటి ఏకసభ్య కమిషన్ జి. ఓ.ను ఎందుకు ఇచ్చావ్ అంటూ జగన్ రెడ్డిని ప్రశ్నించారు. ఆనాడు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం కమిటీని నియమించి వాల్మీకి, బోయలకు తీరని ద్రోహం చేసిందన్నారు. నేడు మళ్లీ జగన్ రెడ్డి రిటైర్డ్ ఐ.ఎ.ఎస్ శామ్యూల్ ఆనంద్ ఏకసభ్య కమిటిని నియమించి వాల్మీకుల గొంతు కోస్తావా? అంటూ నిలదీశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీతో లక్షలాది మంది వాల్మీకుల మద్దతుతో గెలిచిన జగన్ రెడ్డి వాల్మీకులకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. తక్షణమే ఈ జి.ఓ ను ఉపసంహరించుకొని, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి బోయలను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి కృషి చేయకపోతే రాజకీయంగా సమాధి కట్టడానికి తమజాతి సిద్ధంగా ఉందని జగన్ రెడ్డిని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సాధికారిత సమితి కన్వీనర్ పూల నాగరాజు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి తలారి ఆదినారాయణ, పుట్టపర్తి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర వాల్మీకి సాధికారిత మెంబర్లు సుదర్శన్, మణి రవి, చంద్ర, వాల్మీకి సాధికారిత పార్లమెంట్ అధ్యక్షుడు దాసరి ప్రతాప్ నాయుడు,బిసి సెల్ అధ్యక్షుడు రంగయ్య, జిల్లా వాల్మీకి నాయకులు వై.పి రమేష్, అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పాదయాత్రతో
# వైసీపీలో వణుకు మొదలైంది

● మాజీ మంత్రి చినరాజప్ప



రామచంద్రాపురం (చైతన్యరథం) అక్టోబర్ 22: రైతులను చూస్తే సీఎం జగన్‌కు భయం వేస్తుందని, అందుకే అమరావతి పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని, శాంతి యుతంగా పాదయాత్ర జరుగుతుంటే వైసీపీ ప్రజా ప్రతినిధులు వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారని మాజీమంత్రి చినరాజప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. రామచంద్రపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమరావతి రైతుల పాదయాత్ర 41వ రోజుకు చేరుకుందని, బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో బైపాస్ రోడ్డు నుండి పాదయాత్ర ప్రారంభం కావాల్సి ఉంది. కానీ రైతులు రాత్రి బస చేసిన ఫంక్షన్ హాల్‌ను పోలీసులు చుట్టుముట్టారు. రైతులకు, మద్దతు తెలపడానికి బయట నుంచి లోపలికి ఎవ్వరిని పోలీసులు రానివ్వడం లేదు. రైతులకు సంఘీభావం తెలపడానికి వచ్చే వారిని పోలీసులు అడ్డుకున్నారు. రైతుల పాదయాత్ర విషయంలో జగన్ రెడ్డి భయానికి, కుట్రకి ఇది నిదర్శనమన్నారు. పోలీసులు అమరావతి పాదయాత్ర రైతులను అనుమతి ఉందా... లేదా....? అని ఐడెంటీ కార్డులు అడిగి తీరా రైతులు గుర్తింపు కార్డులు చూపించిన తర్వాత వాటిని చించివేస్తున్నారు. ఈ విధంగా రైతుల గుర్తింపు కార్డులు నాశనం చేసి రైతులు పాదయాత్రను భగ్నం చేయాలని సంకల్పంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పోలీసుల తీరుపై మండిపడ్డ ఐకాస నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో చర్చల అనంతరం కీలక నిర్ణయం తీసుకున్నారు. పాదయాత్రను నిలిపివేసి పోలీసుల తీరుపై హైకోర్టుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. విలేకరుల సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, గంటి హరీష్ పాల్గొన్నారు.

# వైసీపీ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది

అనకాపల్లి (చైతన్యరథం) అక్టోబర్ 22: అమరావతి పాదయాత్రపై ఉత్తరాంధ్ర మంత్రులు నిరసనలు తెలియజేయాలని వైసిపి శ్రేణులకు బొత్స సత్యనారాయణ గుడివాడ అమర్నాథ్ ధర్మాన ప్రసాదరావు గర్జనలను చేయడం రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం షాపులు బంద్ చేయమని పిలుపునివ్వడం వైసీపీ ప్రభుత్వ మంత్రుల నియంతృత ధోరణికి నిదర్శమని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు మంత్రులపై విరుచుకుపడ్డారు. విశాఖపట్నంలో విజయసాయిరెడ్డి ధర్మాన ప్రసాదరావు మాజీ సైనికుల పేరుతో అక్రమంగా దోచుకున్న భూములను నివారించడంలో చేతకాలేని ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి అభివృద్ధి వికేంద్రీకరణ గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించిన రీతిలో ఉందని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి జరగాలంటే విశాఖ ఉక్కు కర్మాగారంతోపాటు విభజన చట్టంలో ఉన్న రైల్వే జోన్ పోలవరం ఎడమ కాలువ నిర్మాణం మంజూరైన యూనివర్సిటీల కోసం సాధించడానికి ముందుకు తీసుకు వెళ్లలేని అసమర్ధ మంత్రులు జగన్ రెడ్డి ప్రాపకం కోసం తాడేపల్లి సూచనలతో ఉత్తరాంధ్రను అల్లకల్లోలం సృష్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసిపి మంత్రులపై మండిపడ్డారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులను నవరత్నాలకు



వాడుకున్న మీరు అభివృద్ధి గురించి మాట్లాడం సిగ్గుచేటు, గ్రామీణ ప్రాంతంలో రోడ్లు గుంతల పూడ్చలేని ఉపముఖ్యమంత్రి బుడిముత్యాలనాయుడు మరో పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి శాసనసభ్యులుగా ఏ పని చేయకుండా ఏటుకొప్పాక తాండవ అనకాపల్లి షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించకుండా తన పరిధిలో ఉన్న తుమ్మపాల వివి రమణ షుగర్ ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టడం అమర్నాథ్‌కి సిగ్గు అనిపించలేదా అని రైతులు కార్మికులు ఉద్యోగులు ప్రశ్నిస్తున్న విషయం అమర్నాథ్ కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర టీఎన్టీయూసి ఉపాధ్యక్షులు ధనాల విష్ణు చౌదరి రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి సరే సతీష్ బీసీ నాయకులు గుడాల సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్ర శేషు



చింతలపూడి (చైతన్యరథం) అక్టోబర్ 22: ప్రభుత్వం ఏదైనా ఒక నూతన విధానాన్ని ప్రవేశపెడితే అది సమాజానికి ఉపయోగపడుతూ ఒక అడుగు ముందుకు వేసేలా ఉండాలి కానీ ఒక తరం వెనక్కిపోయే విధంగా ఉండకూడదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్రశేషు అన్నారు. డిగ్రీ విద్యా వ్యవస్థ నిర్వీర్యంపై జంగారెడ్డిగూడెంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా దాసరి శేషు మాట్లాడుతూ మూడేళ్ళ డిగ్రీగా ఉన్నటువంటి కోర్సును నాలుగేళ్లకు పెంచి సరైన ప్రమాణాలు పాటించకుండా డిగ్రీ వ్యవస్థను చిన్నాభిన్నం చేసి భవిష్యత్తుని ప్రశ్నార్థకంగా చేయడం దుర్మార్గమన్నారు. గతంలో జూన్ జూలైలో సీట్లను భర్తీ చేసి విద్యాసంవత్సరాన్ని మరల ఏప్రిల్, మేకి పూర్తి చేసేవారు. కానీ ఈ ప్రభుత్వం అక్టోబర్‌లో కౌన్సిలింగ్ నిర్వహించడం అంటే ఆకడమిక్ ఇయర్‌ని పూర్తిగా నాశనం చేయడమే అని అన్నారు. అసలు అక్టోబర్లో కౌన్సిలింగ్ ఏంటి ఇది అస్సలు అర్థం కాని విధానం అని ఇప్పటి వరకు రాష్ట్రంలో మొదటి విడత కౌన్సిలింగ్ పూర్తి అయితే ప్రభుత్వ కళాశాలలో కేవలం 36% సీట్లు మాత్రమే భర్తీ అవుతున్నాయంటే ఎంత దారుణమైన పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చు. అప్పైన్లో సీట్లు తీసుకుంటే వారికి స్కాలర్షిప్ గాని రియంబర్స్మెంట్లు గాని రాకపోవడం అత్యంత బాధాకరం. ఆన్లైన్లో సీట్లు భర్తీ కావట్లేదు వీటికి తోడు కమ్యూనిటీ స్టడీ ప్రాజెక్ట్, ఇంటర్న్ షిప్ అంటూ విద్యార్థులను రోడ్లపై తిప్పుతూ విద్యార్థుల హాజరు కోసం ఫేస్ రికగ్నిషన్ యాప్ అని గతంలో ఉపాధ్యాయులకు పెట్టినటువంటి యాప్ ని ఇప్పుడు స్టూడెంట్స్ కూడా పెట్టి దానిలో 75% హాజరు నమోదైన వారికి మాత్రమే స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు ఇస్తామనడం పేద బడుగు బలహీన దళిత పీడిత వర్గాలను చదువుకు దూరం చేయడమేనని శేషు ఆవేదన వ్యక్తం చేశారు.

## వైసీపీ బారినుంచి ఉత్తరాంధ్రను కాపాడుకుందాం



వేపాడు మండలం (చైతన్యరథం) అక్టోబర్ 22: ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరోసారి మోసపోవద్దని, వైసీపీ బారి నుంచి ఉత్తరాంధ్రను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. వేపాడ గ్రామంలో పోస్టర్లను ప్రచారం చేశారు. పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, నియోజకవర్గ మహిళా మండలి అధ్యక్షరాలు గుమ్మడి భారతి, ఐటీడీపీ మండల అధ్యక్షులు సేనాపతి గణేష్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నిరుజోగి బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి : పల్లా శ్రీనివాసరావు




విశాఖపట్నం (చైతన్యరథం) అక్టోబర్ 22: నియోజకవర్గంలో ఓటర్ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు శ్రేణులకు సూచించారు. శనివారం విశాఖలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సమావేశానికి పాశర్ల ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు చేసుకొనుటకు గడువు సమిపిస్తున్నందున నవంబర్ 7వ తారీకు వరకు మాత్రమే సమయం ఉందని, ఓటర్ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని కోరారు. విశాఖలోని 98 డివిజన్లకు ఒక్కొక్క డివిజన్‌కు ఒక్కొ నాయకుడు చొప్పున నియమించారు. పట్టభద్రుల ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్క ఓటును నమోదు చేయించాలని, వార్డు అధ్యక్షులను, కార్యవర్గమును, వార్డులో ఉన్న ముఖ్య నాయకులతో సమన్వయ పరచి అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేయుటకు త్వరితగతిన తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బాబాయిని జగన్‌రెడ్డి పొట్టనబెట్టుకున్నాడు : కొనకళ్ల



మచిలీపట్నం (చైతన్యరథం) అక్టోబర్ 22: 2019 ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు జగన్‌రెడ్డి సొంత బాబాయిని సైతం పొట్టనపెట్టుకున్నారని, పార్లమెంట్ స్థానంలో తనకు నచ్చిన వారిని పోటీకి నిలబెట్టడం కోసమే వివేకాను అడ్డు తొలగించుకున్న జగన్‌రెడ్డి నిజ స్వరూపం త్వరలోనే బయటపడుతుందని మాజీ ఎంపీ కొనకొళ్ల నారాయణరావు పేర్కొన్నారు. తన తండ్రిని చంపింది సొంతింటి మనుషులేనన్న విషయాన్ని స్వయంగా వివేకా కుమార్తే సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందని, సొంత చెల్లే జగన్‌రెడ్డిని నమ్మడం లేదని, అలాంటిది రాష్ట్ర ప్రజలు ఏవిధంగా నమ్ముతారని ఆయన వ్యాఖ్యానించారు. వివేకాను సొంతింటి వాళ్లే చంపేసి నేరాన్ని చంద్రబాబుపై నెట్టే ప్రయత్నం జగన్‌రెడ్డి సొంత మీడియా చేయడం దుర్మార్గమన్నారు. సుప్రీం కోర్టు తీర్పు జగన్‌రెడ్డికి చెంపుపెట్టులాంటిదని, నాలుగేళ్లు అవుతున్నా కేసులు ఎటువంటి పురోగతి లేకపోవడం జగన్‌రెడ్డి చేతగానీతనానికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి నిజాలు బయటకు వెల్లడించాలని, సొంత బాబాయి హత్యకు కారుకులైన జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని. విచారణకు సహకరించాలని కొనకొళ్ల నారాయణారావు డిమాండ్ చేశారు.

## దోచుకోవడం-దాచుకోవడమే తప్ప అభివృద్ధి శూన్యం

● పాలకుర్తి తిక్కారెడ్డి ఆగ్రహం



మంత్రాలయం (చైతన్యరథం) అక్టోబర్ 22: రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వం ప్రజలను దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పాలన సాగుతోందని, అభివృద్ధి అనేది ఎక్కడా కూడా కన్పించడం లేదని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రాలయంలో హెచ్.ఆర్.బి కళ్యాణ మండపంలో ఆర్.టీ.ఎస్ రియల్ టైం స్టాటజీ ట్రైనింగ్ కార్యక్రమం ఐ టిడిపి బృందం అధ్యక్షతన జరిగిన పరమేశ్వరరెడ్డి ఇచ్చిన ట్రైనింగ్ కార్యక్రమంలో నాలుగు మండలాలు కన్వీనర్ల్, రాష్ట్ర, జిల్లా, మండలాలు, గ్రామాలు నాయకులు కార్యకర్తలు భారీగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి బాబాయి హత్య కేసులో చెల్లికి న్యాయం చేయడం చేత కాదుగానీ, రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు లేదని, అన్ని మోసపూరిత హమీలతో గెలిచి ప్రజలను మోసం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రాలయం నియోజకవర్గంలో కర్ణాటక మద్యం, అక్రమ ఇసుక వ్యాపారం చేయడం తప్ప ఎమ్మెల్యే చేసింది ఏమి లేదన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాగంలో సోషల్ మీడియా పరంగా, ఓటర్ నమోదు కార్యక్రమం, పరిశీలన, ఎమ్మెల్సీ ఓట్లు నమోదు, సభ్యత్వం నమోదు కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,మండలాలు,గ్రామాలు,అన్ని అనుబంధ విభాగం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2024లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతికార్యకర్త పనిచేయాలి

● శ్రేణులకు నెట్టెం రఘురాం పిలుపు



జగ్గయ్యపేట (చైతన్యరథం) అక్టోబర్ 22: 2024లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని శ్రేణులకు మాజీ మంత్రి నెట్టెం రఘురాం పిలుపునిచ్చారు. శనివారం జగ్గయ్యపేటలో నిర్వహించిన ఆర్‌టీఎస్ కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజగోపాల్ తాతయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి సమన్వయకర్తలు హజరైయ్యారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేయడమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ఓటర్ పరిశీలన కార్యక్రమం, పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమంతో పాటు బాదుడే బాదుడు వంటి కార్యక్రమాలు గ్రామాల్లో పెద్దఎత్తున చేపట్టాలని రఘురాం సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఎస్ కమిటీ స్టేట్ సభ్యులు పసుపులేటి పాపారావు, నియోజకవర్గ పరిశీలకులు దొంతు చిన్న, రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ నాయకులు, బూత్ కన్వీనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా రైతులపై దాడి అమానుషం : ఆదిరెడ్డి వాసు



రాజమహేంద్రవరం (చైతన్యరథం) అక్టోబర్ 22: రాజధాని అమరావతి కోసం అమరావతి టూ అరసవిల్లి వరకూ అమరావతి రైతులు చేపట్టిన మహా పాదయాత్రకు రాష్ట్ర ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టిస్తోందని, అయినా రైతులు అదరక బెదరక ముందుకు సాగుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం చేరుకున్న రైతులను అడ్డుకోవడం, మహిళా రైతులపై పోలీసులతో దాడి చేయించడం దారుణమని పేర్కొన్నారు. మహిళా రైతులపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. అమరావతి పాదయాత్రతో వైసీపీలో వణుకు పుట్టిందన్నారు. అందుకే అమరావతి పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని, తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలను పాటించే ప్రతి పోలీసు అధికారిని తెలుగుదేశం పార్టీ గుర్తుంచుకుంటుందన్నారు. శాంతి యుతంగా రైతుల పాదయాత్ర జరుగుతుంటే వైసీపీ ప్రజా ప్రతినిధులు వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మహిళా రైతులను పోలీసులు బూటుకాళ్ళతో తన్నడం ఏంటని, రైతులు తీవ్రవాదుల్లా కనిపిస్తున్నారా అని ప్రశ్నించారు. మహిళా రైతులపై పోలీసుల తీరు సరైంది కాదని, రైతులను ఇబ్బంది పెట్టే విధంగా పోలీసు, ప్రభుత్వ చర్యలు ఉన్నాయని పేర్కొన్నారు. మహిళలకు క్షమాపణ చెప్పాలని ఆదిరెడ్డి వాసు డిమాండ్ చేశారు.

# రాజధాని మహిళలపై పోలీసుల తీరు అమానుషం



● జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ భాష, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి

కమలాపురం (చైతన్యరథం) అక్టోబర్ 22: రాజధాని మహిళలపై పోలీసులు తీరు అమానుషమని, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ భాష, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం కమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అమరావతి ప్రాంత రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాదయాత్ర చేస్తున్నా... ఏమాత్రం కనికరం లేని జగన్మోహన్ రెడ్డి ఆంక్షల పేరుతో అమరావతి రైతులు, మహిళలపై పోలీసులను ఉపయోగించి లాఠీఛార్జ్ చేయించడం బాధాకరమని, ఈ ఘటనలో అనేక మంది మహిళలు గాయపడ్డారని అన్నారు. అమరావతి రైతులు మహిళలపై పోలీసులు ప్రవర్తించిన తీరుకు రాష్ట్ర ప్రజలంతా సిగ్గుతో తలదించుకుంటున్నారని, రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన పాపానికి అమరావతి ప్రాంత రైతులు, మహిళల్ని నడిరోడ్డున పడేసి కొట్టడం దుర్మార్గమన్నారు. అభివృద్ధి చేయడం చేతగాని సీఎం జగన్‌కు ప్రాంతాల మధ్య, వ్యక్తుల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయం చేస్తున్నారని అన్నారు. సీఎం సొంత మేనమామ కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కమలాపురంలో బ్రిడ్జి కూలిపోయి సంవత్సరం రోజులు అవుతున్నా ఇంత వరకు ఆ బ్రిడ్జి నిర్మించలేని జగన్‌రెడ్డి మూడు రాజధానులు కడతానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తన రాజకీయ భవిష్యత్తు కోసం తన సొంత బాబాయిని సైతం జగన్‌రెడ్డి పొట్టనబెట్టుకున్నారని, సొంత చెల్లెలు, షర్మిల, సునీతలు హంతకులకు శిక్షపడాలని బహిరంగంగా ప్రకటనలు చేస్తుంటే సీఎంకు సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఇకనైనా సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకొని అమరావతి ప్రాంత రైతులకు న్యాయం చేసి, నీ సొంత చెల్లెళ్లకు, వివేక కుటుంబానికి న్యాయం చేయాలని లేదంటే రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఖాజా హుస్సేన్, లెటపల్లె టీడీపీ నాయకులు చెన్నారెడ్డి, ఎల్లారెడ్డి, మండల రైతు అధ్యక్షుడు రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను సైతం మోసం చేసిన ఘనుడు జగన్‌రెడ్డి

● బొండా ఉమామహేశ్వరరావు మండిపాటు



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 22: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల జీవితాలు నరకప్రాయంగా మారాయని, రాజ్యాంగం కల్పించిన హక్కులను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం హరించి వేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు కల్పించాల్సిన ప్రాథమిక హక్కులు సైతం జగన్‌రెడ్డి కల్పించడం లేదని, ప్రస్తుతం వారి జీవితాలు నానాటికి తీసికట్టుగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన పెన్షన్లు అందడం లేదని, రకరకాల కారణాలు చూపించి లబ్ధిదారుల్ని తగ్గించేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో అందించిన పథకాలు ప్రస్తుతం తమకు అందడం లేదని, ఇప్పటి వరకు అనేకసార్లు వాలంటీర్లు, సచివాలయాలు చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని వారు వాపోయారు. టీడీపీ అధికారంలోకి వస్తే దివ్యాంగులకు గతంలో మాదిరే తిరిగి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి నవనీతం సాంబశివరావు, దివ్యాంగ నాయకులు, పి. గాంధీ, కె.శ్రీనివాసరావు, కె. చంద్రకళ, యస్.ఆదిలక్ష్మి, డి.అప్పారావు, కె. రమేష్, ఏ.వెంకట్రావు, టీడీపీ నాయకులు ఘంట క్రిష్ణమోహన్, షేక్.గౌస్ భాషా, గొట్టుముక్కల వెంకి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అమలౌతున్నది రాజారెడ్డి రాజ్యాంగం

● ప్రభుత్వంపై మండిపడ్డ మాదినేని ఉమామహేశ్వరనాయుడు



కళ్యాణదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 22: రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఏ కార్యక్రమం చేపట్టినా కోర్టులను ఆశ్రయించాల్సి వస్తోందని దీంతో రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని స్పష్టమౌతోందని 22-10-2022న అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆరోపించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకు పేరు మార్పు విషయంపై గతంలో చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని ఉమామహేశ్వరనాయుడును అరెస్టు చేసి కేసు నమోదు చేయగా హైకోర్టును ఆశ్రయించి తిరిగి రిలే నిరాహార దీక్షలో చేపడుతున్నారు. రెండో రోజు చేపడుతున్న ఈ కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు కూడా సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరనాయుడు ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. తమకు బలమైన కేడర్ ఉందని ఎటువంటి ఇబ్బందులు పెట్టినా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రతి కార్యక్రమానికి హైకోర్టు అనుమతి తీసుకుని చేపట్టడం రాష్ట్రంలో దురదృష్టకరమని ఆయన అన్నారు. అమరావతిని స్మశానంగా మార్చి పాదయాత్ర చేస్తున్న రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణం చేపట్టండి



తిరువూరు (చైతన్యరథం) అక్టోబర్ 22: గంపలగడెం, తోటమూల - వినగడప మరియు 8 గ్రామాల మధ్య కట్లేరు వాగుపై గతంలో కూలిన వంతెనను వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినగడప ఎన్టీఆర్ విగ్రహం వద్ద గంపలగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి అధ్యక్షతన మండల టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వాహనదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ నేతలు మండిపడ్డారు. బ్రిడ్జి నిర్మాణం తక్షణమే చేపట్టాలన్నారు. 25 రోజులనుండి వంతెన మీద రాకపోకలు, కాలినడకలు పూర్తిగా నిషేధించారని, దీనికి ప్రభుత్వం వెంటనే స్పందించి కనీసం రాకపోకలకు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తాత్కాలిక వంతెనను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.

# ఎవరెన్ని కుట్రలు చేసినా పాదయాత్ర ఆగదు : వర్మ



పిఠాపురం (చైతన్యరథం) అక్టోబర్ 22: అమరావతి రైతులు పాదయాత్రని గుర్తింపు కార్డుతో ఆపేయడం చాలా దారుణమని, పోలీసుల ప్రవర్తన చాలా దుర్మార్గంగా ఉందని పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎస్‌వీఎస్ వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో ప్రజలకు గుర్తింపు కార్డు ఉంటేనే బయటికి వచ్చే పరిస్థితులు కల్పించారని, మహిళలను కూడా చూడకుండా లాఠీలతో కొట్టడం ఇంకా దారుణమన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా అమరావతి పాదయాత్ర శ్రీకాకుళం వరకు జరిగి తీరుతుందన్నారు. వచ్చేవారం అమరావతి రైతులు పాదయాత్ర వన్నెపూడి, చెందుర్తి, కొడవలి బై-పాస్ మీదుగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల పాదయాత్రపై ప్రభుత్వం కుట్ర

● మండిపడ్డ బొరగం శ్రీనివాసులు



పోలవరం (చైతన్యరథం) అక్టోబర్ 22: అమరావతి రైతుల పాదయాత్రపై వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్ని పోలీసులను వైసీపీ గుండాలను అడ్డుపెట్టుకుని గొడవలు సృష్టించి అడ్డుకోవటాన్ని నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిగా తెదేపా ప్రభుత్వంలో అమరావతిని ప్రకటిస్తే అప్పటి ప్రతిపక్ష నాయకుడుగా జగన్‌మోహన్ రెడ్డి మద్దతు తెలిపి తీరా వైసిపి అధికారంలోకి వచ్చి తాను ముఖ్యమంత్రి అయ్యాక ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ రాష్ట్రాన్ని మూడుముక్కలు చేయాలని ఆలోచనతో మూడు రాజధానులు ఉంటాయి రాష్ట్రానికి అని ప్రకటించి ఆంధ్రుల కలల రాజదానిని మరియు రాష్ట్ర భవిష్యత్ కోసం రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతుల ఆశలను చిదిమేసిన మూర్ఖుడు జగన్‌రెడ్డి అని మండిపడ్డారు. భూములిచ్చిన రైతులు రాష్ట్రానికి ఒకే రాజధాని అమరావతి ఉండాలని అమరావతి టూ అరసవల్లి వరకు శాంతియుతంగా పాదయాత్ర చేస్తుంటే రాజధాని అమరావతికి ప్రజల నుండి వస్తున్న మద్దతు చూసి ఓర్వలేని జగన్‌రెడ్డి మరియు అనుచరగణం పోలీసులను వైసిపి గుండాలను అడ్డం పెట్టుకుని పాదయాత్రకు అడ్డంకులు సృష్టించడం జగన్ రెడ్డి తుగ్లకు అని రుజువైందని, అదేవిధంగా రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక మహిళలపై అత్యాచారాలు, దౌర్జన్యాలు, వేదింపులు ఎక్కువయ్యాయని దశాదిశా లేని దిశా చట్టం పెరు చెప్పి మహిళను మోసం చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రజలకు చేరువలో పాలన లేదని అప్పులు తప్ప అభివృద్ధి లేదని సంక్షేమం ముసుగులో ప్రజలకు ఇచ్చేది గోరంత జగన్‌రెడ్డి దోచుకునే కొండంత అని ప్రజలు అన్ని గమనిస్తున్నారని బొరగం శ్రీనివాసులు వ్యాఖ్యానించారు.

# రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే ప్రాంతాల మధ్య చిచ్చు

● ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మండిపాట



నూజివీడు (చైతన్యరథం) అక్టోబర్ 22: పాలన చేతకాక చేసిన అభివృద్ధి చేయలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి మూడు రాజధానులతో అంశం తెరపైకి తీసుకొచ్చారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మండిపడ్డారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కుల,మత,ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్న జగన్మోహన్ రెడ్డి స్వార్థ రాజకీయాలకు రాష్ట్ర ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. మూడున్నర సంవత్సరాలుగా ఏపీలో పాలనా, అభివృద్ధి అసలే లేదని, జగన్ రెడ్డి రాజకీయ విధానాలు ఆటవిక పాలనతో తెలుగు తల్లి మౌనంగా రోదిస్తుందని, ఆంధ్రుల కలల రాజధానిగా అమరావతిని చూస్తే గుండె తరుక్కుపోతుందని అమరావతిని ఏపీ రాజధానిగా సాగించాలని శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతుల పట్ల జగన్ రెడ్డి అనుసరిస్తున్న ఆటవిక విధానం దమననీతి సగటు ఆంధ్రున్ని కన్నీరు పెట్టిస్తుందన్నారు. ముఖ్యంగా రాజధాని మహిళల పట్ల మొదటి నుంచి వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి బాధాకరం అని అన్నారు. అమరావతి మద్దతుగా కార్యక్రమాలు చేపడుతున్న మహిళల పట్ల పోలీసులను అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. పాదయాత్రకు 600 మందికే అనుమతి ఇచ్చిన హైకోర్టు ఆదేశాలను తనకు అనుకూలంగా మార్చుకొని రాజధానిని మహిళల పట్ల పోలీసులు కర్కశంగా ప్రవర్తించడం దేనికి సంకేతం, వృద్ధులను సైతం ఈడ్చేయడం రాజారెడ్డి రాజ్యాంగ ప్రాథమిక సూత్రమా అని ప్రశ్నించారు. రాజధాని కోసం కుటుంబాలకు దూరంగా పోరాడుతున్న మహిళలను ఈడ్చేస్తారా, ఇదేనా జగన్ రెడ్డికి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏపీలో అరాచక పాలన సాగుతోంది : సుగుణమ్మ



తిరుపతి (చైతన్యరథం) అక్టోబర్ 22: మూడున్నర ఏళ్లుగా ఏపీలో పాలన లేదని, అభివృద్ధి బదులుగా అరాచక పాలన పెద్దఎత్తున సాగుతోందని, జగన్‌రెడ్డి అరాచక విధానాలు ఆటవిక పాలనతో తెలుగు తల్లి మౌనంగా రోధిస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ సుగుణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని చూస్తే గుండె తరుక్కుపోతుందని, అమరావతిని ఏపీ రాజధానిగా కొనసాగించాలని శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతుల పట్ల జగన్‌రెడ్డి అనుసరిస్తున్న విధానాన్ని ప్రతి సగటు వ్యక్తిని కన్నీరు పెట్టిస్తుందన్నారు. ముఖ్యంగా రాజధాని మహిళల పట్ల మొదటి నుంచి వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి బాధాకరమని, అమరావతికి మద్దతుగా కార్యక్రమాలు చేపడుతున్న మహిళల పట్ల పోలీసులను అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. రాజధాని కోసం కుటుంబాలకు దూరంగా పోరాడుతున్న మహిళలను రక్తం వచ్చేలా కొడతారా? అని ప్రశ్నించారు. గతంలోనూ అమరావతికి మద్దతుగా బెజవాడ దుర్గమ్మకు పొంగళ్లు పెట్టేందుకు వెళ్తున్న మహిళలను పోలీసులు అడ్డుకుని హింసిచారని, ఇప్పుడు తమ బాధలు చెప్పుకునేందుకు అరసవల్లి వెళుతున్న రైతులను దారుణంగా కొట్టడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, శాంతి భద్రతలకు తిలోదకాలు ఇచ్చిన జగన్‌రెడ్డికి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు. మూడున్నర ఏళ్ల వైసిపి పాలనలో మహిళలపై 35,000పైగా నేరాలు జరిగాయి అంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడ ఉన్నట్టు? అని ప్రశ్నించారు. ఎన్సీఆర్బీ రిపోర్ట్ ప్రకారం 2021లో మహిళలపై 17,752 నేరాలు జరిగాయి. అంటే రోజుకు సగటున ఆడబిడ్డలపై 49 శాతం అఘాయిత్యాలు నమోదవుతున్నాయి అంటే మహిళా భద్రతపై జగన్ రెడ్డికి ఏం చిత్తశుద్ధి ఉన్నట్టు? అని సుగుణమ్మ నిలదీవారు. న్యూడ్ వీడియో కాల్ చేసిన దర్టీ ఎంపీని, అరగంట, గంట మంత్రుల్ని జగన్‌రెడ్డి వెనకేసుకు రావడం వల్లే రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయన్నారు. జగన్ రెడ్డి చేతకానితనంతో ఏపీ పరిస్థితి నానాటికి తీసికట్టుగా మారిందన్నారు.

# మూడున్నరేళ్లుగా రాష్ట్రంలో అరాచక, ఆటవిక పాలన

● కొండబాబు మండిపాటు



కాకినాడ (చైతన్యరథం) అక్టోబర్ 22: ఆంధ్ర రాష్ట్రంలో గత మూడున్నరేళ్లగా అరాచక ఆటవిక విధానాలతో వైకాపా ప్రభుత్వ పాలన నడుస్తుందని కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర రాజధాని కోసం వేల ఎకరాలు త్యాగం చేసిన రాజధాని ప్రాంత రైతులు శాంతియుతంగా అమరావతి వద్ద నుండి అరసవిల్లి వరకు శాంతియుతంగా రైతులు చేస్తున్న మహా పాదయాత్రకు జగన్ రెడ్డి ప్రభుత్వం పోలీసులతో అడుగడుగునా అడ్డంకులు సృష్టించి దాడులు చేయిస్తున్నారని, రైతు ఉద్యమాలను ఉక్కుపాదంతో అణిచి వేస్తున్నారని, రైతులు చేస్తున్న పాదయాత్రకు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని సంఘీభావం తెలుపుతున్నారని, ఉత్తరాంధ్రను దోచుకోవడం కోసమే జగన్‌రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకు వస్తుందని మండిపడ్డారు. రోడ్లపై ఒక్క గుంత కూడా పూడ్చలేని వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానిని ఎలా నిర్మిస్తుందని, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడమే వైకాపా నాయకుల ఉద్దేశమని, రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పనితీరుకు వివేకానందరెడ్డి హత్యకేసు నిదర్శనమని, రైతులపై దాడి కేసును ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైకాపా ప్రభుత్వమేనని విమర్శించారు.

# గండేపల్లి మండలంలో ముగిసిన జ్యోతుల నవీన్ పాదయాత్ర



జగ్గంపేట (చైతన్యరథం) అక్టోబర్ 22: ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ చేపట్టిన పాదయాత్ర 15వ రోజు గండేపల్లి మండలంలో ముగిసింది. కె.నాయకంపల్లి నుండి రామేశ్వరంపేట, సూరపాలెం, యర్రంపాలెం గ్రామాలలో పాదయాత్ర చేపట్టిన ఆయన ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# కల్వర్టు నిర్మాణం వెంటనే చేపట్టాలి

● శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం) అక్టోబర్ 22: కల్వర్టు నిర్మాణం వెంటనే చేపట్టాలని, నరకపు కూపాలుగా రహదారులు మారాయని టీడీపీ జాతీయ కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. వత్సవాయి, బోనకల్లు మధ్య రహదారిలో కల్వర్టును వెంటనే నిర్మించాలన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన వత్సవాయి గ్రామ శివారులో వత్సవాయి, బోనకల్లు మధ్య ఆర్ అండ్ బి రహదారి మధ్య కల్వర్టును తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి టీడీపీ జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. కల్వర్టు కారణంగా రాకపోకలు ఆగిపోయి రోజులు గడుస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఈ రహదారి మూసి వేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ రోడ్డు రెండు రాష్ట్రాలకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన రహదారి అని, ఈ రహదారి లేకపోవడం వలన రావాణా రంగానికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని, రోజులు కావస్తున్నా నిర్లక్ష్యంగా వదిలేయడం దారుణమన్నారు. ఈ విషయంపై వెంటనే స్పందించి రాకపోకలు పునరుద్ధరించడానికి వెంటనే కల్వర్టు నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు దొంతు చిన్న, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, కట్టా వెంకట నరసింహారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గట్టిడి దుర్గాప్రసాద్, కానూరి కిషోర్, గింజుపల్లి రమేష్,పెద్ది రామారావు, ఉప్పుగండ్ల రాధాకృష్ణ, కసుకుర్తి శ్రీనివాసరావు, ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు, చావా నాగేశ్వరరావు, బొల్లా వెంకటేశ్వరరావు, పెంటేల శ్రీనివాసరావు, మన్నేపల్లి నరసింహారావు, గడ్డిపర్తి రాంబాబు, మేడి సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# బ్లేడ్ బ్యాచ్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం

● సమస్యను దేవినేని ఉమా దృష్టికి తీకొచ్చిన బాధితులు



మైలవరం (చైతన్యరథం) అక్టోబర్ 22: విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి (జేఎన్ఎన్‌యు ఆర్ఎం) కాలనీలో మాజీమంత్రి దేవినేని ఉమా పర్యటించారు. కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు, మహిళలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను దేవినేని ఉమా దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో మంచినీరు, వాడుకునే నీళ్లు ఎరుపురంగులో వస్తున్నాయని, ఆ నీటిని వాడుకోవడం వలన దురదలు, చిన్న పిల్లలకు దద్దుర్లు వస్తున్నాయని, వర్షాలు వస్తే డ్రైనేజీ సమస్యతో సతమతమౌతున్నామని, దీనికి తోడు పందులు, కుక్కల కాలనీలో స్వైరవిహారం చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. పైగా గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు దేవినేని ఉమా దృష్టికి తీసుకొచ్చారు. అనంతం దేవినేని ఉమా మాట్లాడుతూ... జగన్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన దిక్కుమాలిన బ్రాండ్లు తాగి అనారోగ్యానికి గురి అవుతున్నారు. మద్యం తాగకుండా చూడండి.. గంజాయి బ్యాచ్ ఆటకట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

● అధికారులకు రైతు విభాగం అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి వినతి



నరసరావుపేట (చైతన్యరథం) అక్టోబర్ 22: అధిక వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని నరసరావుపేట పార్లమెంట్ జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి అధికారులకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో అధిక సంఖ్యలో వరిపైరు వేయడం జరిగిందని, గత 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటకు తెగులు సోకి పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. గత సంవత్సరం పంటలు దెబ్బతిని రైతులను కోలుకోలేదని, ఇప్పుడు అధిక వర్షాలకు మరోసారి నష్టపోతున్నారని అన్నారు. వ్యవసాయమే వృత్తిగా జీవనం సాగించే తాము అధిక వర్షాలకు పంట నష్టపోవడం జరిగిందన్నారు. ప్రభుత్వము వెంటనే స్పందించి నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పత్తి, మిర్చితో పాటు వరి పైర్లు కూడా ఎండిపోతున్నాయని, వెంటనే స్పందించి, ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సిందిగా కోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యానారాయణ, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గుర్రం నాగ పూర్ణ చంద్రరావు, జిల్లా తెలుగు రైతు కార్యదర్శులు మాలెంపాటి వెంకట రమణ, గ్రామా రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్నికల్లో లబ్ధి కోసమే మూడు రాజధానుల డ్రామా

● బచ్చుల అర్జునుడు ఆగ్రహం



గన్నవరం (చైతన్యరథం) అక్టోబర్ 22: ఎన్నికల్లో లబ్ధి కోసమే మూడు రాజధానుల డ్రామా ఆడుతున్నారని బచ్చుల అర్జునుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడున్నర సంవత్సరాలుగా ఏపీలో అభివృద్ధి లేదన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఉంగుటూరు మండలం వేమండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గ్రామ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ చైతన్య కార్యక్రమం గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి నాయకులు మరియు కార్యకర్తలు ముందుకు రావాలని కోరారు. ప్రజా రాజధాని అమరావతికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన చేసి నేటికీ ఏడు సంవత్సరాలు పూర్తయిందని, మూడు రాజధానుల పేరుతో మూడు ప్రాంతాల్లోని ప్రజల నుండి లబ్ధి పొందడానికి మాత్రమే వైసిపి ప్రభుత్వం డ్రామాలు చేస్తుందని ఎద్దేవా చేశారు. హైకోర్టు అనుమతితో అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రకు ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తుందని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలోని నాయకులు విశాఖపట్నంలో పరిపాలన రాజధాని కోసం రాజీనామాలు చేయడాన్ని ఈ సందర్భంగా ఖండించారు. కృష్ణ, గుంటూరు జిల్లాలోని మంత్రులు మాజీ మంత్రులు ఇటీవల విశాఖపట్నంలోని గర్జనకు హాజరై అమరావతిపై వారు చేసిన విమర్శలు ఈ రెండు జిల్లాల ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో వారికి ఇక్కడి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మూడున్నర సంవత్సరాల పాలనలో 35వేలుపైగా నేరాలు జరిగాయి అంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడ ఉన్నాయి అని ప్రశ్నించారు. ఎన్‌సీఆర్‌బి రిపోర్టు ప్రకారం 2021లో మహిళలపై 17,752 నేరాలు జరిగాయి. అంటే రోజుకు సగటున ఆడబిడ్డలపై 49 అఘాయిత్యాలు నమోదవుతున్నాయంటే మహిళల భద్రతపై ప్రభుత్వానికి ఏం చిత్తశుద్ధి ఉన్నట్లు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అళ్ళ హనుక్, గ్రామ అధ్యక్షులు చాట్రగడ్డ శ్రీను నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి గున్నం రామకృష్ణ, తోట నాగభూషణం గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ తోకల కొండయ్య హనుమంతు ఆనంద పని శేఖర్ కొత్తపల్లి శివనాగేశ్వరరావు, బండి బ్రహ్మం, శనగ వరపు వీరయ్య, చేబ్రోలు రజినీకాంత్, గోగుల మోడీ,జ్యోతి బాబు, కొత్తపల్లి కృష్ణ, పుసులూరి ప్రదీప్, చాట్రగడ్డ రంగమ్మ, మోటూరు నవీన్, శనగవరపు సీతారత్నం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్త తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.


ఒక ఎమ్మెల్సీ
హత్యలు చేస్తాడు
ఇంకో
ఎమ్మెల్యే క్యాసినోలు
పెడతాడు
మరొకడు కబ్జాలు,
పేకాటలు, మద్యం, గంజాయి,
ఇసుక మాఫియాలు
ఎమ్మెల్సీ అనంతబాబు
డ్రైవర్ మృతికి కారణమేంటి?
గంజాయి పట్టివేత
కారం చల్లి.. నరికేశారు
వైసీపీ వర్గపోరులో ఒకరు బలి
హత్యకు ఎమ్మెల్సీ ఇక్బాలే కారణమని
మృతుడి తల్లి ఆరోపణ
రామకృష్ణారెడ్డి
ఇప్పుడు
మరో ఎమ్మెల్సీ
హత్య చేశాడని
వార్తలు..
ఏమి పార్టీ,
ఏమి
నాయకులు?


NRI TDP Cell
TDP
EMPOWERMENT
CENTRE
Call Immediately to
Enroll in Training
2021, 2022 సం॥లో B.Com, BBA,
B.A Economics–Stats, M.Com &
MBA (Finance/ Finance & Mktg/
Finance & HR) పూర్తిచేసిన వారికి
అద్భుత ఉద్యోగ అవకాశాలు
Salary : 3.5 Lakh - 4 Lakh/Per Annum
అక్టోబర్ 28, 2022న గన్నవరం MNC కంపెనీలో వ్రాత పరీక్ష
తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో అభ్యర్థులకు
అక్టోబర్ 22, నుండి Orientation Courseపై శిక్షణ
CADRE WELFARE 2.0
ఆసక్తిగలవారు వారి బయోడేటాను
+91 79950 14506, 89506 74837
లకు వాట్సప్ పంపండి
Helpline
+91 86453 50888
Email
Info@nritdp.Com
Website
www.nritdp.Com



అన్నయ్యే అడ్డంకి!
సునీత పిటిషన్‌లో సంచలన విషయాలు
వివేకా హత్య కేసులో దర్యాప్తునకు అడ్డు
నిరంతరం నేరస్థులను కాపాడే ప్రయత్నం
అవినాశ్ రెడ్డికి ముఖ్యమంత్రే క్లీన్ చిట్
సీబీఐపై సజ్జల నిరాధార ఆరోపణలు
ఇక యంత్రాంగం ఎలా సహకరిస్తుంది?
సీబీఐ అధికారులపైనే తప్పుడు ఫిర్యాదులు
నా భర్తను నిందిస్తూ కావాలనే లేఖ
సాక్షులను ప్రభావితం చేస్తున్నారు
సీఐ శంకరయ్య మాట మార్చేశారు
11
ఒక నేరం చేయటం..
ఆ నేరం కప్పిపుచ్చటానికి మరిన్ని నేరాలు చేయటం..
ఈ నేరాల నుంచి తప్పించుకోవటానికి అధికారాన్ని ఉపయోగించటం..
చివరకు అధికారం కోసం కుటుంబాన్ని బజారున పడేయటం